



# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY








SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 07 సంచిక : 365 అమలాపురం ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ గురువారం 5 సెప్టెంబర్ 2024 పేజీలు : 12 వెల : 2/-


## మోడీ సర్‌కి ఇప్పుడు ఏపీ కనిపించట్లేదా?



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :** ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తీరు చూస్తే.. నీరోచక్రవర్తిని తలపిస్తోందని అంటున్నారు రాజకీయ విశ్లేషకులు. ఈ రోజు ప్రధానిగా ఆయన మూడోసారి పగ్గాలు చేపట్టడంలో కీలక పాత్ర పోషించిన రాష్ట్రం ఏపీ. ఇక్కడి ప్రజల మద్దతుతోనే.. కేంద్రంలో మోడీ అధికారంలోకి వచ్చారు. కానీ, ఇప్పుడు ఆయనకు ఏపీ కనిపించడం లేదు. చిద్విలాసంగా తన గొప్పలు చెప్పుకొంటూ **మిగతా 2లో..**

## ఉక్రెయిన్‌లో ఏం జరుగుతోంది?




**ఉక్రెయిన్ :** ఎన్నికలు, తిరుగుబాట్ల కారణంగా ప్రపంచంలో అనేక దేశాల అధినేతలు మారినా.. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ మాత్రం పదవిలో కొనసా గుతున్నారు. యుద్ధం కొలిక్కిరావడం లేదు. పైగా.. రష్యాపై దూకుడుగా వెళ్తోంది. చిన్న దేశం అయినప్పటికీ.. భారీ ఆయుధ శక్తి ఉన్న రష్యా వంటి పెద్ద దేశంతో పోరాడుతోంది. దీనికి పశ్చిమ దేశాలు సాయం చేస్తున్నాయనేది బహిరంగ రహస్యం. ఇప్పుడు రష్యా భూభాగంలోకి వెళ్లి దాడులు **మిగతా 2లో..**

## కాంగ్రెస్‌లోకే రెజ్లర్ వినేశ్ ఫొగట్



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :** శత్రువుకు శత్రువు మిత్రుడు అంటారు. రాజకీయాల్లోనూ ఇది వర్తి స్తుంది. తమను వేధిస్తున్నవారిపై చర్యలు తీసుకోని ప్రభుత్వానికి నిరసనగా ఉద్య మించిన వారు చివరకు ఆ ప్రభుత్వానికి వ్యతిరేక పార్టీలో చేరి ప్రతీకారం తీర్చు కోనున్నారు. సగటు భారతీయ సినిమాను తలపించేలా ఉన్న ఈ సంఘటన రాజకీయాల్లో జరుగుతోంది. మేటి రెజ్లర్, ఇటీవలి ఒలింపిక్స్‌లో **మిగతా 2లో..**

### ఆందోళన వద్దు..

## మీ కష్టం మాది...

**వరద బాధితులకు మంత్రి సవిత భరోసా**



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** 'మీకొచ్చిన కష్టం మాది... మీరు ఎటువంటి ఆందోళన చెందొద్దు... చంద్రబాబు ప్రభుత్వం మీ వెంటే ఉంది' అని వరద బాధితులకు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖామాత్యులు ఎస్ సవిత భరోసా ఇచ్చారు. బుధవారం విజయవాడ నగరంలోని 54, 55, 56 డివిజన్లలో మాజీ ఎమ్మెల్యే మంతెన రామరాజుతో కలిసి ఆమె పర్యటించారు. ముందుగా మంత్రి సవిత 54 డివిజన్ లోని నైజాం గేట్, పూర్ణానంద పేట తదితర ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, అవసరమైన పారిశుద్ధ్య సిబ్బందిని సమకూర్చుకుని, వీధుల్లో, రోడ్లపై చెత్తను, కాలువల్లో పూడికలు తొలగించాలని మున్సిపల్ కార్పొరేషన్ అధికారులను ఆదేశించారు. బ్లీచింగ్ చల్లాలని, ఫాగింగ్ **మిగతా 2లో..**







### వరదయినా.. బురదయినా..

## సేవే లక్ష్యం

- ప్రభుత్వం నుండి అందుతున్న సాయంపై బాధితులనే అడిగి తెలుసుకున్న చంద్రబాబు
- ఆహారం, నీళ్లు, పాలు, పండ్లు తమకు అందాయని సీఎంకు తెలిపిన బాధితులు
- రేపటి నుండి నిత్యవసర సరుకులు అందిస్తామని, పరిస్థితులు చక్కదిద్దిన తరువాతే విజయవాడ నుండి కదులుతానని బాధితులకు సీఎం చంద్రబాబు భరోసా

**విజయవాడ, విశ్వంవాయిస్ న్యూస్ :** వరద ప్రభావిత ప్రాంతాల్లో నాలుగవ రోజూ సీఎం చంద్రబాబు నాయుడు బుధవారం విస్తృతంగా **మిగతా 2లో..**

### ఏలేరు ముంపు ప్రభావ గ్రామాల ప్రజలను

## అప్రమత్తం చేయాలి

**ప్రజలకు నిత్యావసరాలు, ఆహారం, తాగు నీరు, ఔషధాలు అందుబాటులో ఉంచాలి**

**ఏలేరుకు వరదపై జిల్లా కలెక్టర్, అధికార యంత్రాంగానికి దిశానిర్దేశం చేసిన ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్**



**విజయవాడ, విశ్వంవాయిస్ న్యూస్ :** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు, ఎగువ నుంచి వస్తున్న జల ప్రవాహంతో ఏలేరు జలాశయానికి వరద ముప్పు పొంచి ఉన్నందున ముంపునకు గురయ్యే గ్రామాల ప్రజలను అప్రమత్తం చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ కాకినాడ జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఏలేరు రిజర్వాయర్ పరిస్థితిపై పవన్ కళ్యాణ్ జిల్లా **మిగతా 2లో..**



### లోకేష్ ఆధ్వర్యంలో

## బుడమేరు గండ్ల పూడ్చివేత

**విజయవాడ, విశ్వంవాయిస్ న్యూస్ :** విజయవాడను ముంచెత్తిన వరదకు కారణమైన బుడమేరు వాగుకు పడిన గండ్లను పూడ్చేందుకు ఏపీ సర్కారు యుద్ధప్రాతిపదికన ముందుకు కదిలింది. ఇప్పటికే నాలుగు రోజులు ఆలస్యమైనప్పటికీ.. ఇప్పుడు మరింత ముప్పు పొంచి ఉందని అధికారులు హెచ్చరించడంతో సర్కారు చర్యలు చేపట్టింది. దీనిలో భాగంగా సీఎం చంద్రబాబు ఈ గండ్లు పూడ్చించే బాధ్యతను నేరుగా మంత్రి నారా లోకేష్‌కే అప్పగించారు. ఆ వెంటనే నారా లోకేష్.. రంగంలోకి దిగారు. బుడమేరు వరద ప్రవాహంలో నడుస్తూ.. గండ్లు పడిన ప్రాంతానికి చేరుకున్నారు. అక్కడే అధికారులతో సమీక్షించి.. గండ్లు పూడ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. బుడమేరు కుడివైపు, ఎడమవైపు పడిన గండ్ల గురించి అధికారులను అడిగి **మిగతా 2లో..**

### తక్షణమే వరద సాయం

## అందజేయాలి

**డీసీసీ అధ్యక్షుడు కామన**



**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** వరదలతో రాష్ట్రం అత లాకుతలమైందని ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో ప్రభు త్వం వరద బాధితులకు తక్షణమే సాయం అందజే యాలని డాక్టర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కామన ప్రభాకర్ రావు డిమాండ్ చేశారు. విజయవాడ లోని వరద బాధితులను ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వైఎస్ షర్మిల తో కలిసి కామన ప్రభాకరరావు బుదవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వర్షం ఇంకా తగ్గలేదన్నారు. మరో మూడు రోజులు పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరిస్తుందని పేర్కొన్నారు. జిల్లాలలో పరిస్థితి దయనీయంగా ఉందన్నారు. ఎక్కడికక్కడ వాగులు వంకలు పొంగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ధవళేశ్వరం వద్ద **మిగతా 2లో..**

### వరద బాధితులకు బిఎస్ఆర్

## కోటి రూపాయలు సాయం

**సీఎం చంద్రబాబుకు అందజేత**



**మండపేట, విశ్వంవాయిస్ న్యూస్ :** మండపేట మండలం ఏడిద కు చెందిన పారిశ్రామికవేత్త బలుసు శ్రీనివాస్ రావు (బిఎస్ఆర్) వరద బాధితులను ఆదుకునేందుకు తమ సంస్థ తరపున రూ కోటి ఆర్థిక ఆయన్ని అందజేశారు. వరద బాధితులకు బి.ఎస్ .ఆర్ ఇన్ ఫ్రా టెక్ తరపున అధినేత బిఎస్ఆర్ కోటి రూపాయల విరాళాన్ని సీఎం చంద్రబాబుకు స్వయంగా అందజేశారు.

## పరదాల వీరుడు జగన్ వరదల్లో బురద రాజకీయాలు మానుకోవాలి

4





# కృతజ్ఞతాభివందనములు




వాస్తవాలను నిర్భయంగా వెలుగులోకి తీసుకొస్తున్న
విశ్వంవాయిస్ తెలుగు దినపత్రికను
గత 8 సంవత్సరాలుగా ఆదరిస్తున్న పాఠక మహాశయులకు,
పాత్రికేయ మిత్రులకు, ప్రకటనకర్తలకు,
మార్కెటింగ్ సిబ్బందికి వార్షికోత్సవ సంబరాలకు
విచ్చేసిన ప్రతీ ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదములు
తెలియజేస్తూ... ఇదే విధంగా ఎల్లప్పుడూ
మీ ఆదరాభిమానాలు మా ప్రతికపై
ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ...



విశ్వంవాయిస్
అవినీతిపై- అక్షరసమరం...
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

ఖండవెల్లి జాన్ సునీల్‌కుమార్
ఎడిటర్

(మొదటిపేజీ తరువాయి)

## మోడీ సర్‌కి ఇప్పుడు ఏపీ కనిపించట్లేదా?

విదేశాల్లో పర్యటిస్తున్నారు. కానీ.. వాస్తవానికి ఏపీ మునిగిపోయింది. 6 జిల్లాలు జల దిగ్బంధంలో చిక్కుకున్నాయి. ప్రజలు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారు. ఈ విషయం కేంద్రా నికి తెలియదా? జాతీయ మీడియా ప్రచారం చేయడం లేదా? అయినా.. మోడీ సర్కారుకు చీమ కుట్టిన ట్టు కూడా కనిపించడం లేదు. ఇతర రాష్ట్రాల మాట ఎలా ఉన్నా.. ఏపీ ప్రజల విషయంలో మోడీ సర్కారు తక్షణమే స్పందించాలి. ఇక్కడి ప్రజలు ఇచ్చిన మద్దతుతోనే ఆయన కేంద్రంలో అధికారంలో ఉన్నారన్న విషయాన్ని ఆయన గుర్తు పెట్టుకోవాలి. ఈ సోయ కూడా మోడీ సర్కారుకు కనిపించడం లేదు. కేంద్రం తలుచుకుని ఉంటే.. సీఎం చంద్రబాబు అడక ముందే.. మేల్కొని ఉండాలి. జాతీయ విపత్తు స్పందనా దళాన్ని రంగంలోకి దింపి.. ఆర్మీ హెలికాప్టర్లను విరివిగా పంపించి ఉండాలి. ఆహారాన్ని అందించి ఉండాలి. కానీ, ఇవేవీ చేయలేదు. ఇక, సీఎం చంద్రబాబు కూడా సుతిమెత్తగా వ్యవహరిస్తున్నారు. కేంద్రాన్ని ఈ సమయంలో ఆయన నిలదీయాలి. మాకు సాయం చేయాల్సిందేనని ఆయన పట్టుబట్టాలి. ఈ నెలలోనే.. బహుపరాక్ కానీ, ఇప్పుడు కూడా.. ఆయన ఒక్కరే ఆరాట పడుతున్నారు తప్ప.. అధికారాన్ని.. అవకాశాన్నీ.. సరిగా వినియోగించుకోలేక పోతున్నారన్న వాదన బలంగా వినిపిస్తోంది. కేంద్రం మెడపై కత్తి పెట్టి నట్టు చంద్రబాబు వ్యవహరిస్తే.. ఈ పారి ఎప్పుడో కేంద్రం దిగి వచ్చేది. కేంద్ర మంత్రులు ఏపీకి తరలి వచ్చి.. సాయం చేసేవారు. కానీ, అటు మోడీ నిర్లిప్తత, ఇటు చంద్రబాబు ఉదాసీనత కలిపి.. ప్రజలకు శాపంగా మారాయన్నది విశ్లేషకుల మాట.

## ఉక్రెయిన్‌లో ఏం జరుగుతోంది?

చేస్తున్న సమయంలో అనూహ్య నిర్ణయం తీసుకుంది. ఏం జరుగుతోంది? ఉక్రెయిన్ లోని 40 శాతం భూభాగాన్ని రష్యా ఆక్రమించింది. అక్కడ ప్రజాభిప్రాయ సేకరణ జరిపి కలిపేసుకుంది. కాగా, ఉక్రెయిన్-రష్యా యుద్ధం మొదటి నుంచి ఉక్రెయిన్ విదేశాంగ మంత్రి దిమిత్రి కులేబా. వివిధ దేశాధినేతలతో సమావేశం కావడం, తమ దేశానికి వారు వచ్చినప్పుడు కీలక చర్చల్లో పాల్గొనడం తదితర బాధ్యతలు ఈయనే చూశారు. అయితే, ఇప్పుడు కులేబా సహా కీలక శాఖలు నిర్వహిస్తున్న మంత్రులందరూ రాజీనామా చేస్తున్నారు. మొత్తం 8 మంది వైదొలగినట్లు తెలుస్తోంది. ఉప ప్రధాని ఓల్గా స్టెఫానిష్యాన్, వ్యూహాత్మక పరిశ్రమల శాఖ మంత్రి ఒలెక్సాండర్ కామిషిన్ కూడా పదవిని విడిచిపెట్టారు. కొత్త మంత్రులు ఎవరనేది తెలియకున్నా.. వారు ఎంత సమర్థులు అనేది తెలియకున్నా..క్యాబినెట్ ప్రక్షాళన అనేది యద్ధంలో ఉన్న దేశానికి అత్యంత కీలకం. ఈ నేపథ్యంలో ప్రభుత్వ యంత్రాంగాన్ని మరింత బలోపేతం చేసేందుకే క్యాబినెట్ లో మార్పులు చేస్తున్నట్లు చెబుతున్నారు. ముందు ముందు రోజులు అత్యంత కీలకం అని.. 'ఆశించిన ఫలితాల'ను పొందేందుకు కొన్ని విభాగాలను పటిష్ఠం చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. దీన్నిబట్టి చూస్తుంటే యుద్ధం తీవ్రం అవుతుందా? అనే అనుమానాలు కలుగుతున్నాయి. ఇప్పటికే ఉక్రెయిన్ దూకుడుతో వెళ్తూ.. రష్యాలోని కర్స్క్ ను స్వాధీనం చేసుకుంది. మరోవైపు మంత్రివర్గ ప్రక్షాళన ఈ వారంలోనే జరగనుంది. ఇక తాము రష్యా భూభాగంలోకి ఎంత వెళ్లినా.. వారి భూమి తమకు వద్దని జెలెన్ స్కీ ప్రకటించారు.

## కాంగ్రెస్‌లోకే రెజ్లర్ వినేశ్ ఫొగట్

పతకం చేజారిన వినేశ్ ఫొగట్ రాజకీయాల్లోకి అడుగుపెడుతున్నారు. అది కూడా ఓ కీలక పార్టీ నుంచి కావడం గమనార్హం. జై బజరంగభళీ.. హరియాణా అంటేనే రెజ్లర్ల అడ్డా. వినేశ్ ఫొగట్, బబిత ఫొగట్, బజరంగ్ పూనియా వీరంతా ప్రపంచ స్థాయి రెజ్లర్లు. వీరిలో వినేశ్ గత ఏడాది భారత రెజ్లింగ్ సమాఖ్య మాజీ అధ్యక్షుడు బజరంగ్ పూనియాకు వ్యతిరేకంగా మరికొందరితో కలిసి ఆందోళనకు దిగిన సంగతి తెలిసిందే. అది అప్పట్లో దేశవ్యాప్తంగా సంచలనమైంది. ఇక ఇటీవల వినేశ్ ఒలింపిక్ పతకానికి దగ్గరైన వేళ, చేజార్చుకున్న సందర్భంలో ఆమెపై దేశమంతా అభిమానం చూపింది. అలాంటి వినేశ్ ఇక తన సొంత రాష్ట్రం హరియాణా నుంచి ఎన్నికల రంగంలోకి అడుగుపెడుతున్నారు. త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధమయ్యారు.

**పోటీ అక్కడి నుంచే..** పార్టీ అదే వినేశ్, మరో మేటి రెజ్లర్ బజరంగ్ పూనియా ఇద్దరూ కాంగ్రెస్ లో చేరుతున్నారు. వీరు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని కలిశారు. హరియాణాలోని జులానా నుంచి బరిలో దిగనున్నట్లు చెబుతున్నారు. ఇక్కడ జననాయక్ జనతాపార్టీ నేత అమర్జీత్ ధండా ఎమ్మెల్యేగా ఉన్నారు. పూనియా బద్లీ నుంచి పోటీకి చేస్తారని సమాచారం. హరియాణాలో ఆప్ తో పొత్తు కుదుర్చుకున్న కాంగ్రెస్ కు ఇప్పుడు రెజ్లర్ల చేరిక బలాన్నిచ్చేదే.

**రైతులకు మద్దతుతోనే..** గత వారం వినేశ్ ఫొగట్ శంభూ సరిహద్దులో రైతుల ఆందోళన 200వ రోజుకు చేరిన సందర్భంగా వారికి మద్దతు తెలిపారు. అప్పుడు ఏమీ చెప్పకున్నా.. ఆమె రాజకీయాల్లోకి వస్తారని స్పష్టమైంది. కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించడం కూడా దీనికి నిదర్శంగా కనిపించింది. తాను రైతు బిడ్డనని.. వారికి అండగా ఉంటానని కూడా భరోసా కల్పించారు. ఇప్పుడు కాంగ్రెస్ లో చేరుతూ బీజేపీని సవాల్ చేస్తున్నారు. ఈసారి మల్లయుద్ధమే హరియాణాలో రెండు దఫాలుగా బీజేపీ ప్రభుత్వమే ఉంది. గెలిచిన రెండుసార్లూ ఖత్రీ వర్గానికి చెందిన ఖట్టర్ ను సీఎంగా చేసిన బీజేపీ ఫిబ్రవరిలో ఆయనను తప్పించి నాయబ్ సైనీకి అవకాశం ఇచ్చింది. ఖట్టర్ ను లోక్ సభ బరిలో నిలిపింది. అయితే, ఇప్పటికే ప్రజల్లో వ్యతిరేకతను ఎదుర్కొంటున్న కమలానికి 10 ఎంపీ సీట్లకు గాను 5 మాత్రమే దక్కాయి. పాలనా వైఫల్యాలు, ధరలు, నిరుద్యోగంతో ప్రజలు విసిగిపోయారు. అన్నిటికి మించి వ్యవసాయ రాష్ట్రమైన హరియాణాలో రైతులు మద్దతు ధరకు చట్టబద్ధత కోసం 200 రోజులుగా ఆందోళనలు సాగిస్తున్నారు. నిరుటి రెజ్లర్ల నిరసన హరియాణా వాసులపై తీవ్ర ప్రభావం చూపింది. ఈ నేపథ్యంలో బీజేపీకి కఠిన సవాల్ తప్పదనే అభిప్రాయం వినిపిస్తోంది. ఈ రాష్ట్రంలో 90 అసెంబ్లీ సీట్లుండగా 10 స్థానాలను ఆప్ కోరుతోంది. కాంగ్రెస్ 7 మాత్రమే ఇస్తామని చెబుతోంది. ఒక స్థానాన్ని సమాజ్ వాదీ పార్టీకి కేటాయించనుంది.

## మీ కష్టం మాది...

నిర్వహించాలన్నారు. వరద బాధితులకు ఎప్పటికప్పుడు ఆహార పదార్థాలు, పాలు, తాగునీరు అందించాలని స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డిని మంత్రి సవిత ఆదేశించారు.

**ఇంటింటికీ వెళ్లి భరోసా ఇచ్చి :** అనంతరం 56వ డివిజన్ పాత రాజరాజేశ్వరీ పేటలో మాజీ ఎమ్మెల్యే రామరాజుతో కలిసి మంత్రి సవిత పర్యటించారు. కంసాలి పేట, మెయిన్ రోడ్డు తదితర ప్రాంతాల్లో మోకాలు లోతు నీటిలోనూ ఇంటింటికీ వెళ్లి వరద బాధితులను పరామర్శించారు. పాలు, బిస్కెట్లు, వాటర్ బాటిళ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, మీ కష్టం మీ ఒక్కరిదే కాదని, ఈ రాష్ట్ర ప్రజలదని అన్నారు. సీఎం చంద్రబాబు రాత్రి పగలు... నిద్రాహారాలు మాని విజయవాడ కలెక్టరేట్ లో ఉంటూ కష్టపడుతున్నారన్నారు. ప్రజలు నీటిలో ఉంటున్నారు..మీరెళ్లి ఆహారం, పాలు, బిస్కెట్లు వాటర్ బాటిళ్లు.. ఇతర నిత్యావసరాలు అందించాలని మంత్రులను, ఎమ్మెల్యేలను, ఎంపీలను ఆదేశించారన్నారు. వారందరినీ సురక్షిత ప్రదేశాలకు తరలించాలని, చంద్రబాబు పంపితే మీ ఇంటికొచ్చామని, ఆందోళన చెందొద్దని మంత్రి కోరారు. ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని తెలిపారు. వరద నీరు తగ్గుముఖం పట్టిన ప్రాంతాల్లో ఇప్పటికే పారిశుద్ధ్య పనులు చేపట్టామన్నారు. వైద్య శిబిరాలు కూడా ఏర్పాటు చేశామన్నారు. మీకు అండగా సీఎం చంద్రబాబు ఉన్నారన్నారు. మాజీ ఎమ్మెల్యే రామరాజు మాట్లాడుతూ, ఇప్పటికే వరద నీరు తగ్గుముఖం పట్టిందని, సహాయక చర్యలు మరింత ముమ్మరంగా చేపట్టనున్నామన్నారు .

**చంద్రబాబుకు ధన్యవాదాలు :** ఆహారం, పాలు, బిస్కెట్లు, వాటర్ బాటిళ్లు అందుతున్నాయా..? అని ప్రతీ ఇంటి వద్దకు వెళ్లి మంత్రి ఆరా తీశారు. ఇందుకు స్థానికులు స్పందిస్తూ, ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. సమయానికి అన్నీ అందుతున్నాయని, తమకు ఏ లోటూ లేదని సంతృప్తి వ్యక్తం చేశారు. తమ కష్టంలో అండగా నిలిచిన చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు. అంతకు ముందు మంత్రి సవిత... ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందితో మాట్లాడారు. వరద బాధితుల కోసం తీసుకుంటున్న చర్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మహిళా ఉపాధ్యక్షులు షేక్ ఆషా, స్థానిక నాయకులు డీవీ సుబ్బారావు, మహ్మద్ జాహీద్, బోను జయశంకర్, పాలేటి దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

**ఉదయం నుంచి మోకాలు లోతు నీటిలో :** 56 వ డివిజన్ పాత రాజరాజేశ్వరిపేటలో బుధవారం ఉదయం నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు వరద సహాయక కార్యక్రమాల్లో మంత్రి సవిత పాల్గొన్నారు. ఆ ప్రాంతంలో ప్రతి వీధిలోకి...ప్రతి ఇంటి వద్దకు మోకాలు లోతు నీటిలో వెళ్లారు. ఆహార పొట్లాలు, పాలు, వాటర్ బాటిళ్లు, బిస్కట్లు పంపిణీ చేశారు. వరద బాధితులకు ప్రభుత్వం భరోసా అందిస్తూ మంత్రి పర్యటన సాగింది. మంత్రి సవిత వరద సహాయక సేవలపై స్థానికులు కొనియాడారు. ఆపత్కాలంలో అండగా నిలిచినందుకు ధన్యవాదాలు తెలిపారు.

## సేవే లక్ష్యం

పర్యటించారు. బాధితుల ఇళ్ల వద్దకు నేరుగా వెళ్లి వారిని పలకరించి ధైర్యం చెప్పారు. ఇప్పటికీ తీవ్రత ఉన్న కొన్ని ప్రాంతాల్లో వరద నీరు ఉండటంతో జేసీబీపైనే తిరిగారు. కలెక్టర్లు, మంత్రులు, ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించిన అనంతరం మధ్యాహ్నం కలెక్టరేట్ నుండి బయలుదేరి సింగ్ నగర్ ఫ్లై ఓవర్, జక్కంపూడి వెళ్లే మార్గం గుండా పైపుల రోడ్డు, వాంబే కాలనీల్లో పర్యటించారు. ఇందిరమ్మ కాలనీ వాసులను అడిగి ఇబ్బందులు తెలుసుకున్నారు. అక్కడి నుండి అజిత్ సింగ్ నగర్, జీఎం టవర్ వద్దకు చేరుకుని బాధితులతో మాట్లాడారు. పాలు, ఆహారం, నీళ్లు అందాయా అని బాధితులను అడగ్గా....ఉదయాన్నే అల్పాహారం, మధ్యాహ్నం భోజనంతో పాటు పళ్లు అందాయని సీఎంకు తెలిపారు. ఇళ్లలో బురద చేరి ఇబ్బందులు పడుతున్నామని సీఎంతో మహిళలు చెప్పగా...ఫైర్ ఇంజన్లతో ఇళ్లన్నీ క్లీన్ చేయించే బాధ్యత తనదని హామీ ఇచ్చారు. ఎవరూ అధైర్య పడొద్దని భరోసా కల్పించేందుకే నాలుగు రోజులుగా వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తున్నాని తెలిపారు. రేపటి నుండి నిత్యవసర సరకులు కూడా అందిస్తామని, ప్రతి ఒక్కరినీ ఆదుకునే బాధ్యత తనదని చెప్పారు. జీఎం టవర్ వద్ద పలువురు వస్త్ర, షోరూం నిర్వహకులు కలిసి తమ సమస్యను విన్నవించుకున్నారు. షాపుల్లో వస్త్రాలు, ఇతర సామాగ్రి అంతా పాడైపోయిందని, తాము అన్ని విధాలా నష్టపోయామని వాపోయారు. మిమ్మల్ని ఆదుకోవాలన్న ఉద్దేశ్యంతోనే ఇప్పటికే 23 బీమా సంస్థలతోనూ చర్చిస్తున్నామని, ఏ విధంగా ఆదుకోవాలో చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పరిస్థితులన్నీ చక్కదిద్ది మీ అందరినీ మళ్లీ యధాస్థితికి తీసుకొచ్చాకే విజయవాడ నుండి తాను కదులుతానని బాధితులకు సీఎం చంద్రబాబు భరోసా ఇచ్చారు.

విజయవాడ కలెక్టరేట్ లో బ్యాంకర్లు, బీమా కంపెనీల ప్రతినిధులతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భేటీ

విజయవాడలో వరదలతో ప్రజలు తీవ్రంగా నష్టపోయిన పరిస్థితుల్లో సాయం చేసేందుకు బ్యాంకర్లు, ఇన్సూరెన్స్ ఏజెన్సీలతో సమావేశం. బుడమేరు వరద కారణంగా వేలాది ఇళ్లు నీట మునిగిన వాహనాలు, ఎలక్ట్రానిక్ పరికరాలు కోల్పోయిన వైనం. వరదల్లో దెబ్బతిన్న వాహనాలకు త్వరితగతిన బీమా ఇచ్చే విషయంపై బీమా కంపెనీ ప్రతినిధులతో చర్చించిన సీఎం. ప్రజలు కొనుగోలు చేసిన వస్తువులపై ఈఎంఐపై బ్యాంకర్ల నుంచి ఒత్తిడి చేయకుండా చూసే ప్రయత్నంలో ప్రభుత్వం. బీమా కంపెనీలు 10 రోజుల్లో క్లెయిమ్స్ పూర్తి చెయ్యాలని ప్రభుత్వం సూచన

సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యలు :-

ఎన్నడూ చూడని విపత్తును నేడు విజయవాడ ప్రజలు ఎదుర్కొంటున్నారు. తుఫాన్లు, వరదలు గతంలో వచ్చినప్పటికీ నేటి పరిస్థితి పూర్తి భిన్నం. ఆకస్మిక వరదలతో కనీసం తాగునీరు కూడా లేని దారుణ పరిస్థితులు నెలకొన్నాయి. ప్రభుత్వం నుంచి సర్వశక్తులు ఒడ్డుతున్నాం...ప్రజలకు సహాయక కార్యక్రమాలు అందిస్తున్నాం. ఆకస్మిక వరదలతో ప్రతి ఇంట్లో వాహనాలు దెబ్బతిన్నాయి. ద్విచక్ర వాహనాలు, కార్లు పూర్తిగా నీటమునిగాయి. కుటీర పరిశ్రమలు నడుపుకునే వారి సామగ్రి మొత్తం నీటి పాలైంది. ఫ్రిజ్ లు, టీవీలు, ఏసీలు వంటి అనేక గృహోపకరణాలు పాడైపోయాయి. నిబంధనలు సరళతరం చేసి ప్రజలకు రుణాలు ఇవ్వాలి. 10 రోజుల్లో వాహన, ఇతర బీమాను సెటిల్ చెయ్యాలి. 14 రోజుల్లో క్లెయిమ్స్ పరిష్కరించాలి. ఆన్లైన్ విధానం ద్వారా త్వరతగతిన అవసరమైన ప్రక్రియ పూర్తిచెయ్యాలి. వరద బాధిత ప్రాంత ప్రజల రుణాలు కాల పరిమితిని రీ షెడ్యూల్ చెయ్యాలి. యుద్ధ ప్రాతిపదికన రుణాలు మంజూరు చేయాలి. వాహనాల నుంచి ఎలక్ట్రానిక్ వస్తువుల వరకు అన్నీ డ్యామేజ్ అయ్యాయి. వదల కారణంగా ప్రజలు సర్వం కోల్పోయి జీవితం కొత్తగా మొదలు పెట్టే పరిస్థితికి వచ్చారు. ప్రజలకు భరోసా ఇవ్వడంలో బ్యాంకులు కీలక పాత్ర పోషించాలి. ప్రభుత్వం, బ్యాంకులు, బీమా కంపెనీలు అందరం కలిసి ప్రజలకు ధైర్యాన్ని ఇవ్వాలనే ఉద్దేశంతోనే మీతో సమావేశమయ్యాం. బీమా ఉన్న వారికి, లేని వారికి రెండు కేటగిరీలుగా చేసి ఎలా సహాయం చేయాలో ఆలోచిస్తున్నాం. వరద బాధితులకు వీలైనంత ఎక్కువగా సహాయం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం, ఆర్.బి.ఐతో రాష్ట్ర ప్రభుత్వం సంప్రదింపులు చేస్తోంది ప్రభుత్వంతో పాటు బ్యాంకర్లు, ఏజెన్సీలు కూడా మానవీయ కోణంలో స్పందించాలి. గ్రామ, వార్డు సచివాలయాల్లో బాధితులు క్లెయిమ్ ల కోసం దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పిస్తాం. వినియోగదారుల వద్ద ఉన్న డేటాతో పాటు మునిసిపల్ శాఖ, రవాణా శాఖల వద్ద ఉన్న డేటా సహాయంతో క్లెయిమ్ లకు దరఖాస్తు చేయాలి. అన్ని శాఖల వద్ద ఉన్న డేటా మొత్తాన్ని క్రోడీకరించి...బాధితులను ఆదుకుందాం. బ్యాంకర్లు రునాలు రీ షెడ్యూల్ చేయాలని కోరుతున్నాం. బాధితుల వివరాలను ప్రభుత్వం గుర్తించి బ్యాంకర్లకు ఇస్తుంది. బాధల్లో ఉన్న వినియోగదారులను ఆదుకోవడంలో బీమా కంపెనీలు మానవీయ కోణంతో వ్యవహరించాలి. ప్రజలు లేనిదే ప్రభుత్వాలు, బ్యాంకులు, ఇన్సూరెన్స్ కంపెనీలు లేవు. వారు బాధల్లో ఉన్నప్పుడు వారిని ఆదుకోవడమే మన లక్ష్యం కావాలి. ప్రభుత్వం, బ్యాంకులు, కంపెనీలు అందరం కలిసి వరద బాధితులకు ఆక్సిజన్ అందిద్దాం. లోన్లు రీషెడ్యూల్, 10 రోజుల్లో క్లెయిమ్స్ పూర్తి చెయ్యాలనే ప్రభుత్వం ప్రతిపాదలపై చర్చించుకుని ఒకటి రెండు రోజుల్లో రావాలని బ్యాంకర్లకు, ఇన్ స్యూరెన్స్ కంపెనీలకు సిఎం సూచన


## అప్రమత్తం చేయాలి

అధికార యంత్రాంగంతో మాట్లాడారు. ఏలేరుకి వచ్చిన వరద నీరు, ఈ రోజు సాయంత్రం నుంచి విడుదల చేయాల్సిన పరిస్థితిని కలెక్టర్ వివరించారు. గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకి ఏలేరు రిజర్వాయర్ కి 20.2 టీఎంసీల నీరు చేరుకుందనీ, క్రమంగా నీరు వదలాల్సి ఉంటుందని తెలిపారు. ఈ రోజు సాయంత్రం 500 క్యూసెక్కుల నీరు విడిచిపెడతాని చెప్పారు. పిఠాపురం, పెద్దాపురం నియోజక వర్గాల వైపు నీరు మళ్ళుతుందన్నారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ అధికారులకి దిశానిర్దేశం చేశారు. "పిఠాపురం నియోజకవర్గంలో గొల్లప్రోలు ప్రాంత ప్రజలను, రైతులను అప్రమత్తం చేయాలి. జగనన్న కాలనీ ఇప్పటికే ముంపులో ఉన్నందున అక్కడివారికి నిత్యావసరాలు అందించాలి. ఈబీసీ కాలనీ, సూరంపేట రైల్వే స్టేషన్ ఏరియా, సీతానగరం, లక్ష్మణపురం, మల్లవరం, ఎ.విజయనగరం, ఏకే మల్లవరం గ్రామాలవారిని అప్రమత్తం చేయండి. ముంపు గ్రామాల ప్రజలకు అవసరమైన ఆహారం, తాగు నీరు, ఔషధాలు పూర్తి స్థాయిలో సిద్ధం చేసుకోవాలి. రెవెన్యూ, ఇరిగేషన్, పంచాయతీరాజ్ అధికారులతో సమన్వయం చేసుకొని రైతాంగానికి, ప్రజలకి ధైర్యం చెప్పాలి " అన్నారు.

**జగన్ మీద పవన్ సెటైర్లు :** జనసేన అధినేత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మాజీ సీఎం వైసీపీ అధినేత జగన్ మీద సెటైర్లు వేశారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ సినిమా వాళ్ల గురించి కొన్ని ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. సినిమా వాళ్ళది అంతా హడావుడి వాళ్ళ దగ్గర ఏముంటుంది అని పవన్ అనడం విశేషం. సినిమా వాళ్ళు డబ్బులు సంపాదించరని తాము చెప్పడం లేదని ఇతర రంగాలతో పోలిస్తే వారు సంపాదించిన దాని కన్నా ఆర్భాటమే ఎక్కువగా కనిపిస్తుంది అని పవన్ అన్నారు. వారి హడావుడి ఆ హంగామా చూసి ఏదో ఉంది అని అంతా అనుకుంటారని పవన్ అన్నారు. ఒక పది లక్షల మంది జనాలు వచ్చారు కదా అని పది లక్షల కోట్లు సినిమా స్టార్ల వద్ద ఉండవని పవన్ అంటూ మధ్యలో జగన్ ప్రస్తావన తెచ్చారు. సైలెంట్ గా జగన్ లాంటి వారి వద్దనే లక్ష కోట్ల రూపాయలు ఉంటాయని వారు ఎపుడూ సైలెంట్ గానే ఉంటారు అని పవన్ చెప్పడం విశేషం. మరి ఈ ప్రస్తావన ఎందుకు వచ్చిందో మీడియా ఏ విధంగా పవన్ ని ప్రశ్నలు వేసిందో తెలియదు కానీ ఒక ప్రముఖ సినీ నటుడుగా కూడా ఉన్న పవన్ సినిమా వారిని వెనకేసుకుని వస్తూ వ్యాఖ్యలు చేశారు. ఆయన జగన్ అని అంటూనే సైలెంట్ గా చాలా మంది దగ్గర డబ్బులు ఉంటాయని అన్నారు. ఈ నెలలోనే.. బహుపరాక్ అంటే ఏ రకమైన ఆర్భాటం చేయకుండా ఉండేవారి వద్దనే ఎక్కువ సొమ్ము ఉంటుందని పవన్ కళ్యాణ్ భావనగా ఉంది. మరో వైపు చూస్తే సినీ తారలు అంతా తమకు తోచిన విధంగా ఏపీ వరదలకు సంబంధించి ఆదుకోవడానికి నిధులు ఇచ్చారు. అందరూ భారీ మొత్తాలలోనే ఇచ్చారు. పవన్ కళ్యాణ్ అయితే తాను ఒక్కడే ఏకంగా ఆరు కోట్ల రూపాయల దాకా ఇచ్చారు. నిజంగా పవన్ గ్రేట్ ఈ విషయంలో అని చెప్పాలి. రాజకీయ నాయకుడిగా ఉన్న పాన్ సినీ రంగం తరఫున తన పార్టీ తరఫున ఇంత భూరి విరాళం ఇచ్చారు. అదే విధంగా తెలంగాణా ప్రభుత్వానికి కోటి రూపాయలు ఇచ్చారు. అదే సమయంలో ఇది పెను విపత్తు విమర్శలు మాని అంతా సాయం చేయాలని ఆయన పిలుపు ఇచ్చారు. వైసీపీ నేతలు ఇంట్లో కూర్చుని మాట్లాడటం కాదని వారు కూడా ఇతోధికంగా విరాళాలు ఇవ్వాలని ఆయన కోరారు. మరి ఈ సందర్భంగానే ఆయన ఈ వ్యాఖ్యలు చేసి ఉండొచ్చు అని అంటున్నారు. సినీ రంగం ఎపుడూ ఏ ఆపద వచ్చినా నేనున్నాను అని విరాళాలు ప్రకటిస్తూ ఉంటుంది. అదే రాజకీయ రంగంలో ఉన్న వారు మాత్రం విరాళాలు పెద్దగా ఇచ్చినది లేదు. కానీ ఇపుడు అలాంటి ఒరవడి రావాలని అంతా కోరుకుంటున్నారు. పవన్ వరకూ అయితే ఆయన ఇచ్చారు. వైసీపీ అధినేత జగన్ కూడా కోటి రూపాయలు విరాళం ఇచ్చారు. ఇంకా చాలా మంది ముందుకు వస్తేనే కానీ బాధితులకు న్యాయం జరగదు అని అంటున్నారు.

## కపిలేశ్వరపురం మండలం జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు

# ఎంపికైన టి.లీలాకుమారి



**కపిలేశ్వరపురం, విశ్వంవాయిస్ న్యూస్ :** మండపేట నియోజకవర్గం కపిలేశ్వరపురం మండలం జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికైన టి.లీలాకుమారి ఉపాధ్యా యురాలుగా అవార్డు కు ఎంపిక అవడం తో ఎంపీపీ స్కూలు ఉపాధ్యాయులు హర్షవర్తం తెలిపారు.మండపేట మండలం కపిలేశ్వ రపురం 2024 వల్లూరు నెంబరు 1 స్థానంలో టీ. తిలకుమారికు అవార్డు రావడం పట్ల యుటిఫ్ నాయకులు హర్ష వ్యక్తం తెలిపారు. ఉపాధ్యాయ దినోత్సవం సంద ర్భంగా గురువారం జిల్లా కేంద్రం అమలాపురంలో కలెక్టర్‌చే టీ లీలకుమారి పురస్కా రాన్ని అందుకో నున్నారు. ఈయన ఎంపిక పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

# విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ వద్ద పాము మృతి

### పాము మృతి ని చూసి విద్యుత్ అధికారులకు సమాచారం తెలిపిన వింజరపు వీరబాబు




**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ వద్ద ఓ పాము విద్యుత్ షాక్ కు గురై చనిపోయిన ఘటన మండపేట లో బుదవారం చోటుచేసుకుంది. పాము మృతి ని చూసి విద్యుత్ అధికారులకు వింజరపు వీరబాబు సమాచారం తెలిపారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండపేట గొల్ల పుంత కాలని కి వెళ్ళే రోడ్ లో శుభమస్తు కళ్యాణ మండపం వెనుక సిమెంట్ రోడ్లు వద్ద ఉన్న ట్రాన్స్ఫర్ ట్రాన్స్ఫర్ లో విద్యుత్ ప్రవహిస్తుంది. దీంతో ఆ సమీపంలు వెళ్లిన ఓ పాము షాక్ తగిలి చనిపోయింది. స్థానికులు ట్రాన్స్ కో అధికారులకు సమాచారం అందించారు. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తత గా ఉండలని విద్యుత్ అధికారులు చెబుతున్నారు. వర్షం నిరంతరాయంగా కురుస్తున్న నేపథ్యంలో విద్యుత్ స్తంభాల కు ట్రాన్స్ఫార్మర్‌లకు దూరం గా ఉండలని విజ్ఞప్తి చేశారు.

## బుడమేరు గండ్ల పూడ్చివేత

తెలుసుకున్నారు. అనంతరం పూడ్చి వేత కార్యక్రమాన్ని ప్రారంభించారు. మరోవైపు.. విజయవాడలో బుడమేరు వరద ప్రభావానికి గురై నీటమునిగిన 36 వార్డుల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు పర్యటించి.. వరద నీటిలో చిక్కుకున్న వారికి ఆహారం అందిస్తున్నారు. పొంచి ఉన్న ముప్పు గత నాలుగురోజులుగా బుడమేరు పొంగుతున్న నేపథ్యంలో ప్రస్తుతం.. ఈ వరద ప్రభావం తగ్గింది. అయితే.. ఎగువన కురుస్తున్న వర్షాలతో బుడమేరు తీవ్రత పెరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నా రు. సుమారు 10 వేల క్యూసెక్కుల నీటి ప్రవాహం ప్రస్తుతం బుడమేరుకు వస్తున్నట్టు అంచనా వేశారు. మరోవైపు కొండపల్లిలో చెరువు కట్ట తెగడంతో అక్కడి ప్రజలు కూడా ముంపులో చిక్కుకున్నారు. మొత్తంగా ఏపీలో మరో నాలుగు రోజుల వరకు ఇదే పరిస్థితి కొనసాగే అవకాశం ఉంటుందని అంచనా వేస్తున్నారు.

**లోకేశ్ ను మింగేసిన చంద్రబాబు!**

ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి ఆలోచనలు కొన్ని సందర్భాల్లో ఏ మాత్రంఅర్థం కానట్లుగా ఉంటాయి. ఆయన ఎత్తులు.. వ్యూహాలు ఒక పట్టాన కొరుకుడు పడవు. పైకి చూసేందుకు సింపుల్ గా అనిపిస్తున్నప్పటికి.. దిగితే కాన లోతులు తెలీవన్నట్లుగా ఉండే పరిస్థితి. ఒక విషయాన్ని ఇట్టే అన్నట్లుగా తేల్చేసే టైపు కాదు చంద్రబాబు. తాజాగా విజయవాడను ముంచెత్తిన వరదల వేళ.. చంద్రబాబు తీరును చూస్తే ఇదే విషయం అర్థమవుతుంది. బాబు రాజకీయ వారసుడైన నారా లోకేశ్ ను ఎలివేట్ చేసేందుకు ఇంతకు మించిన సమయం మరొకటి రాదు. అందరిలా వ్యవహరిస్తే ఆయన చంద్రబాబు ఎందుకు అవుతారు? విజయవాడకు కూతవేటు దూరంలో ఉన్న మంగళగిరి నియోజకవర్గానికి ఎమ్మెల్యే అయిన నారా లోకేశ్.. వరదతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న ప్రాంతాల్లో పర్యటించటం.. సహాయ కార్యక్రమాల్ని అందించే మిషన్ లో చురుగ్గా పాల్గొంటున్నప్పటికీ ఆయన ఇమేజ్ పెద్దగా పెరగలేదు. ఆ మాటకు వస్తే.. మీడియాలోనూ.. సోషల్ మీడియాలోనూ ఎక్కడా హైలెట్ కాలేదు. ఎందుకిలా? అన్నదిప్పుడు ప్రశ్నగా మారింది. వైసీపీ ఫైర్ బ్రాండ్ ఆర్కే రోజా లాంటి వాళ్లకైతే నారా లోకేశ్ విజయవాడలోనే లేరని.. హైదరాబాద్ లో ఎంజాయ్ చేసేస్తున్నట్లుగా కనిపించిన వైనం. పని చేసి కూడా పని చేయనట్లుగా? పెద్దగా ఫోకస్ కాకుండా ఉండటం ఏమిటి? చంద్రబాబుకు అసలుసిసలు రాజకీయ వారసుడిగా అందరూ భావించే నారా లోకేశ్ ను విజయవాడ వరదల వేళ.. ఘనంగా చూపించొచ్చు కదా? అతడ్ని రాజకీయంగా మరింత పాతుకుపోయేలా చేయొచ్చు కదా? లాంటి ప్రశ్నలు మదిలో మెదులుతాయి. కానీ.. అలా చేస్తే.. మైలేజీ కంటే డ్యామేజీనే ఎక్కువ. దీనికి కారణం.. ఏ మాత్రం హైలెట్ అయినా.. చంద్రబాబు కొడుకు కావటంతోనే హైలెట్ అయ్యారన్న వాదన వ్యక్తమవుతుంది. అందులోకి ఏపీలో నడుస్తున్నది కూటమి సర్కారు. ఈ తరహా ప్రభుత్వంలో హైలెట్ అయితే గియితే చంద్రబాబు తర్వాత పవన్ కల్యాణ్ కావాలే కానీ.. నారా లోకేశ్ అయితే లెక్కలు తేడా వచ్చే వీలుంది. దీనికితోడు.. ఇప్పటికే తనకు ప్రచార కండూతి లేదని.. తన పరిధికి మించి వ్యవహరించనన్నట్లుగా పవన్ వ్యవహరిస్తున్న తీరును చూసిన తర్వాత.. దాన్ని ఫాలో కాకుంటే చంద్రబాబుకే నష్టం. అందుకే.. నారా లోకేశ్ హైలెట్ అయ్యే కన్నా.. లోప్రొఫైల్ మెయింటైన్ చేస్తున్న పరిస్థితి. కొందరైతే వరద సహాయక చర్యలు మొత్తం చంద్రబాబు పేరు మీదే జరుగుతున్నాయి. అస్సలు మైలేజీ రావట్లేదని అనుకుంటున్న పరిస్థితి. యువ నేత లోకేశ్ ను చంద్రబాబు తన ఇమేజ్ తో మింగేశాడని.. హైలెట్ కాలే దన్న భావన వ్యక్తమవుతోంది. ఇదంతా విన్న వారిలో కొందరి నోటి నుంచి వస్తున్న మాట.. కందకు లేని దురద కత్తిపీటకు ఎందుకన్న సామెతను ప్రస్తావిస్తున్నారు. నిజమే కదా?

## అందజేయాలి

గోదావరి వరద ఉధృతి పెరుగుతుందని పేర్కొన్నారు. లంక గ్రామాలు వరద ముప్పు నుంచి కాపాడేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ముఖ్యంగా కోనసీమ జిల్లాలోని లంక గ్రామాల్లో ప్రజలను ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం బాధితులకు భరోసా కల్పిస్తూ చర్యలు చేపట్టాలని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఎక్కడికక్కడ సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని అవసరమైన చోట ఆసరాగా నిలబడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఎడిటర్ వాయిస్

# (అ)న్యాయం!

మైనారిటీలపై విద్వేషమే అజెండాగా, సమాజాన్ని చీల్చే ఎత్తుగడలతో ప్రజాస్వామ్యాన్ని వేరుపురుగులా తొలి చేస్తున్న బిజెపి ప్రభుత్వాల దుశ్చర్యలకు ప్రతిబింబమే ఈ 'బుల్డోజర్ (అ)న్యాయం'. పాలస్తీనాలో ఇజ్రాయిల్ దాష్టీకాల్లో ఒకటిగా ఉన్న ఈ బుల్డోజర్ అన్యాయాన్ని ఓ మోడల్‌లా అమలు చేసింది ఉత్తర ప్రదేశ్ సిఎం యోగి ఆదిత్యనాథ్ సర్కారు. న్యాయస్థానాల ప్రమేయం లేకుండా మైనారిటీల జీవితాలను రోడ్డున పడేసిన యోగిని 'బుల్డోజర్ బాబా' అని, మధ్యప్రదేశ్ మాజీ సిఎం శివరాజ్ సింగ్ చౌహాన్‌ను 'బుల్డోజర్ మామ' అని సంఘ్ పరివార్ కీర్తించడం, ఈ ఒరవడిలో రాజస్థాన్, అసోం లాంటి కమలం పార్టీ ఏలుబడిలోని ప్రభుత్వాలు రెచ్చిపోతుండటం పరిపాటిగా మారిపోయింది. 'గ్యాంగ్‌స్టర్స్, యాంటీ సోషల్ యాక్టివిటీస్ (ప్రివెన్షన్) యాక్ట్, ది ప్రివెన్షన్ ఆఫ్ డామేజ్ టు పబ్లిక్ అండ్ ప్రైవేట్ ప్రాపర్టీ, రికవరీ ఆఫ్ డామేజ్ యాక్ట్ 2021' పేరుతో ఉత్తర ప్రదేశ్, మధ్య ప్రదేశ్ ప్రభుత్వాలు ఈ అన్యాయాలను చట్టబద్ధం చేసేందుకు బరితెగించాయి. పౌరసత్వ సవరణ చట్టాన్ని (సిఎఎను) వ్యతిరేకించిన చాలామంది నిరసనకారుల ఇళ్లను కూల్చివేయడమే గాకుండా, నేరస్తుల మాదిరిగా వారి చిత్రాలతో వీధుల్లో పోస్టర్లు ఏర్పాటు చేయడం సామూహిక శిక్షే. సుప్రీంకోర్టు ఆదేశాలతోనే అప్పట్లో ఈ దాష్టీకానికి తెరపడింది. దేశ రాజధాని ఢిల్లీ జహంగీర్ పురిలో ఇళ్ల అక్రమ కూల్చివేతను నిలిపివేయాలని సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన ఆదేశాలను లెక్కచేయకుండా నేలమట్టం చేస్తున్న బుల్డోజర్లకు ఎదురునిలిచి సుప్రీం ఆదేశాల ప్రతులను చూపిన బృందాకరత్ ధైర్యసాహసాలు ఎప్పటికీ గుర్తుండిపోయేవే. ఢిల్లీ నుంచి గల్లీ వరకూ సాగిన కమలం పార్టీ విధ్వంసంతో 2022, 2023 సంవత్సరాల్లోనే 1.5 లక్షలకు పైగా ఇళ్లు నేలమట్టమయ్యాయని, దేశవ్యాప్తంగా 7.4 లక్షల మందికిపైగా ప్రజలు నష్టపోయారని హౌసింగ్ అండ్ లేండ్ రైట్స్ నెట్‌వర్క్ నివేదించింది. బతుకు జీవుడా అని జీవనయానం సాగించాల్సిన దుస్థితిలో మైనారిటీలు ఉన్నారు. ఆక్రమణల తొలగింపుపై పిల్‌ను అలహాబాద్ హైకోర్టు కొట్టివేసిన క్షణాల్లోనే ఫ్లేవుడ్ దుకాణం కూల్చివేశారని, కనీసం మెటీరియల్ తరలించేందుకు కూడా అవకాశం ఇవ్వలేదని ఓ యజమాని ఆక్రందన. ఉత్తరాఖండ్ టన్నెల్‌లో నెలల తరబడి చిక్కుకుపోయిన వారిని కాపాడిన టీమ్‌కు మార్గదర్శిగా ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలందుకున్న హస్సర్ సహాచట్ట ప్రకారం ఉండాల్సిన పత్రాలన్నీ ఉన్న ఎందరి ఇళ్లు, దుకాణాలో నేలమట్టమయ్యాయి. వీటి యజమానులే కాదు వాటిలో పనిచేస్తున్న ఎందరో జీవనోపాధి కోల్పోతున్నారు. ఇలా కూల్చివేయడం క్రూరమైనది, భయంకరమైనది, చట్ట విరుద్ధమైనది, వివక్షాపూరితమైనది అని, ముస్లిం సమాజంపై పెరుగుతున్న వివక్షతో భారత ప్రభుత్వానికి విడదీయరాని సంబంధం ఉందని ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ పేర్కొంది. ముస్లిముల జీవన విధానాన్ని, దుస్తుల్ని, ఆహారం, జీవనోపాధిని కించపరిచే ప్రయత్నాలు, వారి ప్రార్థనా స్థలాల వద్దే రెచ్చగొట్టే ప్రసంగాలు చేయడం వంటి దుశ్చర్యలన్నీ మతోన్మాద చర్యలే! ఇవేకాదు అధికారంలోకి రాగానే సాక్షాత్తు ప్రభుత్వ భవనాలు, విగ్రహాలు కూల్చివేయడం, చట్టాలతో ప్రమేయం లేకుండా ప్రత్యర్థుల నివాసాలను కూల్చేయడం, వేధించడం తదితర దుశ్చర్యలు సైతం చోటుచేసుకుంటున్నాయి. ఇవన్నీ ప్రభుత్వాల గూండాగిరీనే! ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల రుధిరం, చెమట, కన్నీళ్లతో నిర్మించుకున్న భిన్నత్వంలో ఏకత్వంతో కూడిన, బహుళత్వ భావనలతో కూడిన భారత దేశాన్ని బుల్డోజ్ చేసే చర్యలను ప్రతిఘటించాలి.

**చట్టాలను స్వయంగా అతిక్రమిస్తున్న నిరంకుశ సర్కార్లు సుప్రీం మార్గదర్శకాలు అమలు చేసేలా ఒత్తిడి తేవాలి.**



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

# బెయిల్ పొందడం అసాధ్యం కాకూడదు



బెయిల్ పిటిషన్లను విచారించే హైకోర్టులు, ఇతర దిగువ కోర్టులు సుప్రీంకోర్టు బలమైన అభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకోవాలి. మితిమీరిన అధికారాన్ని ఉపయోగించి రాజకీయ ప్రత్యర్థులను తప్పుడు కేసుల్లో ఇరికించి, కిరాతక చట్టాలను, కేంద్ర దర్యాప్తు సంస్థలను ఉపయోగించి ఏళ్ల తరబడి జైల్లో పెట్టే రాజ్య భీభత్సానికి వ్యతిరేకంగా ఇది హెచ్చరిక కూడా. దేశంలోని వివిధ కోర్టుల్లో అండర్ ట్రయల్లుగా వున్న సుమారు 500,000 మంది బెయిల్ కోసం ఎదురుచూస్తున్నారు. సుశీల్ కుమార్ సేన్ (1975), కశ్మీరా సింగ్ (1977), రాణి కుసుమ్ (2005), పి. చిదంబరం (2020), సతేందర్ కుమార్ అంతిల్ (2022) కేసుల్లో సత్వర విచారణ జరిపే హక్కు నిందితుడికి ఉందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అతను నేరానికి పాల్పడినట్లు నిర్ధారించబడటానికి ముందు విచారణ లేకుండా చట్టవిరుద్ధంగా ఎక్కువ కాలం జైలులో ఉంచకూడదు. విచారణ లేకుండానే నిందితుడిని నిరవధికంగా జైలులో నిర్బంధించడం రాజ్యాంగ ప్రజాస్వామ్యం కాదు. ఒకరిని ఒక కేసులో దోషిగా నిర్ధారించి శిక్షించే వ్యవస్థీకృత న్యాయ వ్యవస్థలు ఉన్నాయి. 2014 నుండి కేంద్ర ఏజెన్సీలు నకిలీ సాక్ష్యాలను సృష్టించి, రాజకీయ పార్టీల నాయకులను, స్వచ్ఛంద సంస్థల కార్యకర్తలను ప్రజా జీవితం, రాజకీయ కార్యకలాపాల నుండి జైలులో పెట్టడమనేది విస్తృతంగా వ్యాపించింది. దేశద్రోహం, యు.ఎ.పి.ఎ (ఉపా), మనీ లాండరింగ్ నిరోధక చట్టం (పి.ఎం.ఎల్.ఎ) వంటి చట్టాలు విస్తృతంగా దుర్వినియోగం చేయబడ్డాయి. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా, జార?ండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరేన్, బి.ఆర్.ఎస్ నాయకురాలు కె.కవిత నుండి బెయిల్ లేకుండా మరణించిన స్టాన్‌స్వామి వరకు ఇందులో కొందరు మాత్రమే. ఢిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియాకు బెయిల్ మంజూరు చేస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన ఉత్తర్వు ట్రయల్ కోర్టుకు, ఢిల్లీ హైకోర్టుకు ఈ ప్రాథమిక సూత్రాన్ని గుర్తు చేసేందుకు ప్రయత్నించింది. ఢిల్లీ ప్రభుత్వ ఎక్సైజ్ పాలసీ రూపకల్పన వల్ల ఆర్థికంగా లబ్ధి పొందారనే ఆరోపణలతో మనీ లాండరింగ్ కేసులో సిసోడియాకు జైలు శిక్ష పడింది. పదిహేడు నెలల్లో ట్రయల్ కోర్టు నుంచి హైకోర్టుకు, సుప్రీంకోర్టుకు బెయిల్ పిటిషన్లు వేస్తూనే వున్నారు. కేంద్ర సంస్థలు లేవనెత్తిన వాదనలను సమర్థిస్తూ న్యాయమూర్తులు బెయిల్ నిరాకరించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం సిసోడియాకు సత్వర విచారణ హక్కును, వ్యక్తిగత స్వేచ్ఛ ప్రాథమిక హక్కును నిరాకరించారని పేర్కొంటూ నెలన్నర క్రితం సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఈ క్రమంలో కొన్ని పరిశీలనలు వ్యక్తి స్వేచ్ఛ ప్రాముఖ్యతను తెలియజేస్తున్నాయి.

సహ నిందితుడి వాంగ్మూలం ఆధారంగా పి.ఎం.ఎల్.ఎ కింద ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇ.డి) ఒక వ్యక్తిపై నేరారోపణ చేయకూడదని జస్టిస్ భూషణ్ ఆర్ గవాయి, జస్టిస్ కె.వి. విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం పేర్కొంది. పి.ఎం.ఎల్.ఎ లోని సెక్షన్ 45 'రెండు షరతుల'కు లోబడి బెయిల్ మంజూరు చేయాలని చెప్తుంది. కానీ బెయిల్ చట్టం అనే సూత్రం రాజ్యాంగంలోని ఆర్టికల్ 21కి వివరణ. ఇది పౌరులకు జీవించే హక్కును, వ్యక్తిగత స్వేచ్ఛను వాగ్దానం చేస్తుంది. పి.ఎం.ఎల్.ఎ లోని సెక్షన్ 45 కారణంగా ఆ హక్కును తిరస్కరించలేమని జస్టిస్ కె.వి. విశ్వనాథన్ తీర్పులో పేర్కొనడం గమనార్హం. ఢిల్లీ మద్యం పాలసీ కేసులో బి.ఆర్.ఎస్ నేత కె.కవితకు బెయిల్ మంజూరు చేస్తూ సి.బి.ఐ, ఇ.డి భావించినట్లుగా వ్యక్తులను నిందితులుగా మార్చలేమని సుప్రీంకోర్టు తీర్పులో స్పష్టం చేసింది. 'విచారణ ఎప్పుడూ న్యాయంగా ఉండాలి. స్వయంగా ఒప్పుకున్న నిందితుడిని ఈ కేసులో సాక్షిగా చేర్చారు. ఇదే జరిగితే, రేపు మీరు అనుకున్న వారినే నిందిస్తారు. అనుకునేవారు విడుదలవుతారు. అలాంటప్పుడు వ్యక్తులను ఎంపిక చేసి వారిని ప్రతివాదులుగా చేయడం ఏంట'ని కోర్టు ప్రశ్నించింది. గత పదేళ్లలో పి.ఎం.ఎల్.ఎ కింద నమోదైన 5,000 కేసుల్లో కేవలం 40 మందికి మాత్రమే శిక్షలు పడ్డాయని ప్రభుత్వం ఇటీవల పార్లమెంట్‌లో ఇచ్చిన సమాధానాన్ని కూడా పరిగణనలోకి తీసుకోవాలి. యు.ఎ.పి.ఎ వంటి తీవ్ర నేరాల కింద అరెస్టయిన వారికి కోర్టులు బెయిల్ మంజూరు చేయాలని న్యాయమూర్తులు అభయ్ ఎస్ ఓకా, అగస్టిన్ జార్జ్ మసీతో కూడిన ధర్మాసనం ఇటీవల తీర్పునిచ్చింది. 2015లో జైలుకెళ్లిన షేక్ జావేద్ ఇక్బాల్ పిటిషన్‌ను ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఎ.టి.ఎస్ పరిష్కరించినప్పుడు ఈ సిఫార్సు వెలువడింది. మద్యం కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు బెయిల్ మంజూరు చేస్తూ సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. అరెస్టు చేసే అధికారం ఏకపక్షం కాదని, అరెస్టు చేసే ముందు పోలీసులు దాని అవసరాన్ని పరిశీలించాలని కోర్టు పేర్కొంది. 'న్యూస్ క్లిక్' వ్యవస్థాపకుడు ప్రబీర్ పురకాయస్థ కేసులో, నిందితులకు అరెస్టుకు ముందు న్యాయ సలహా తీసుకునే హక్కు ఉందని, 24 గంటల్లో మేజిస్ట్రేట్ ముందు హాజరుపరిచే హక్కు ఉందని కూడా కోర్టు స్పష్టం చేసింది. సుప్రీం కోర్టు చేసిన ఇటువంటి పరిశీలనలు%ౌ%బిజెపి పాలనలో కేంద్ర దర్యాప్తు సంస్థల పక్షపాతం, చట్టవిరుద్ధ కార్యకలాపాలను బహిర్గతం చేస్తున్నాయి. దాదాపు అన్ని కేంద్ర దర్యాప్తు సంస్థలూ వ్యక్తులను కేసుల్లో ఇరికించి, విచారణ కూడా లేకుండా నెలల తరబడి జైలులో పెట్టే పద్ధతిని అనుసరిస్తున్నాయి. ఇ.డి తో పాటు జాతీయ దర్యాప్తు సంస్థ, సి.బి.ఐ, ఆదాయపు పన్ను శాఖ, యాంటీ టెర్రరిజం స్క్వాడ్ ప్రత్యర్థుల వేటలో ఒకే విధంగా ఉన్నాయి. కింది కోర్టులు తరచూ దర్యాప్తు సంస్థలతో కుమ్మక్కయ్యాయన్న ఆరోపణ సుప్రీంకోర్టు వ్యాఖ్యలను బట్టి కూడా చదవవచ్చు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం జీవించే హక్కులో న్యాయమైన, సత్వర విచారణ హక్కు అంతర్లీనంగా ఉందని గుర్తు చేశారు. రాజ్యాంగంలోని 141వ అధికరణం అన్ని న్యాయస్థానాలకు వర్తిస్తుందని న్యాయానికి, న్యాయపరమైన వివరణకు ఆఖరి మాట అయిన సుప్రీంకోర్టు చెప్పింది. దీన్ని అర్థం చేసుకుని ట్రయల్ కోర్టులు, హైకోర్టులు బెయిల్ పిటిషన్లపై నిర్ణయం తీసుకుంటాయని ఆశించవచ్చు. మన రాజ్యాంగ లక్షణంగా పేర్కొనే వ్యక్తిగత స్వేచ్ఛను%ౌ% ప్రాసిక్యూటర్ దయాదాక్షిణ్యాలకో లేక న్యాయ భావానికో తాకట్టు పెట్టకూడదు.

## వరద బాధితులకు మూడో రోజు

# కొనసాగుతున్న బత్తుల సేవలు


### బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలింపు





**కోరుకొండ, విశ్వంవాయిస్ న్యూస్:** జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు విజయవాడ వరద బాధితులకు మూడవరోజు సహాయక చర్యలు కొనసాగిస్తున్నట్లు రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ తెలిపారు. బుధవారం విజయవాడలోని 58,59 వార్డుల్లో వరద బాధితులను పడవలపై సురక్షిత ప్రాంతాలకు తరలించారు. రాబోయే మూడు రోజుల్లో అల్పపీడన ద్రోణి కారణంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ సూచనల మేరకు ప్రభుత్వం మరింత అప్రమత్తమై సహాయక చర్యలను ముమ్మరం చేసింది. లోతట్టు ప్రాంత ప్రజలను పడవలపై సురక్షిత ప్రాంతాలకు తరలించింది. బాధితులకు శాసన సభ్యులు బత్తుల బలరామకృష్ణ, సతీమణి బత్తుల వెంకటలక్ష్మి, జన సైనికులు విజయవాడలోనే మఖం వేసి బాధితులకు స్వయంగా భోజనాలు వండి, సురక్షిత త్రాగునీరుతో పాటు పాలు రొట్టెలు అందిస్తూ సహాయక చర్యలను మరింత ముమ్మరం చేస్తున్నారు. ఎన్డీఏ ప్రభుత్వ ఆదేశాల మేరకు వరద బాధితులకు ప్రభుత్వం అందిస్తున్న సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు. ఈ కార్యక్రమంలో శాసన సభ్యులు బత్తుల బలరామకృష్ణ, నా సేన కోసం నా వంతి కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

# పచ్చి టమాటాల్లో ఉండే ప్రయోజనాలు?



ఉల్లి గడ్డ, మిరపకాయ, టమాట. ఇవి మన వంటింట్లో సాధారణంగా ఉండే కూరగాయలు. ప్రతి వంటకంలో టమాటా వాడడం తప్పనిసరి. అయితే పచ్చి టమాటాల్లో ఉండే ప్రయోజనాలు ఏంటో తెలుసా ? లైకోపీన్, విటమిన్స్ సి, ఎ, ఇ.. వంటివి చెడు కొలెస్ట్రాల్?ను తగ్గించి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపర్చడంలో బాగా సహాయపడతాయి. ఇవి పచ్చి టమాటల్లో పుష్కలంగా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. వీటిలో ఉండే పోషకాలు ఎముకలను బలంగా తయారు కావడానికి చాలా బాగా ఉపయోగపడతాయి. పచ్చి టొమాటోల్లో క్యాల్షియం, పొటాషియం ఎక్కువగా ఉంటాయి. విటమిన్లు %ూ, జ%, ఫైటోకెమికల్స్ కూడా పుష్కలంగా ఉంటాయి. గ్రీన్ టొమాటోలో విటమిన్ కె, కాల్షియం, లైకోపీన్ మెండుగా ఉంటాయి. వీటిని తినడం వల్ల ఎముకలు దృఢంగా తయారవుతాయి. ఈ పచ్చి టొమాటోలను చిన్న పిల్లలకు నిత్యం తినిపిస్తే వారు బలంగాఎదుగుతారు. పచ్చి టమోటోలో బీటా కెరోటిన్ పుష్కలంగా ఉంటుంది. ఇది మీ కళ్లను ఆరోగ్యంగా ఉంచుతుంది. అలాగే, వీటిలో విటమిన్ ఎ పుష్కలంగా ఉంటుంది. ఇది చర్మానికి పోషణనిస్తుంది. జుట్టును ఆరోగ్యంగా ఉంచుతుంది. పచ్చి టొమాటోల్లో యాంటీ ఆక్సి డెంట్ గుణాలు ఉండటం వల్ల క్యాన్సర్ రాకుండా నిరోధిస్తుంది. అధిక రక్తపోటుతో బాధపడేవారు పచ్చి టమోటాలు తింటే మెరుగైన ఫలితం ఉంటుంది. అలాగే వీటిని తింటే రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. ఇది సీజనల్ వ్యాధులను నివారిస్తుంది. పచ్చి టమాటలు తినడం వల్ల టైప్ -2 డయాబెటిస్ బాధితులు మంచి ఫలితాలు పొందవచ్చని చెబుతున్నారు. ముఖ్యంగా వీటిలో ఉండే లైకోపిన్, ఫైబర్.. వంటి పోషకాలు ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించడంలో, కణజాల నష్టాన్ని నివారించడంలో, మంటను తగ్గించడంలో, సహాయపడతాయని పరిశోధనలు సూచిస్తున్నాయి.



## ఎయిరిండియా ఫ్లైట్లలో

# కొత్త క్లాస్ ?

దేశీయ విమానాల్లో ప్రయాణించే వారికి ఒక గుడ్ న్యూస్. ఒక కొత్త క్లాస్ ను క్రియేట్ చేసింది ఎయిరిండియా. అయితే.. ప్రస్తుతానికి ఇది ఎంపిక చేసిన రూట్లలోనే ఉండనుంది. తాజాగా ప్రీమియం ఎకానమీ క్లాస్ ను అందుబాటులోకి తేనున్నట్లుగా ఎయిరిండియా ప్రకటించింది. త్వరలో ప్రయాణికులకు అందుబాటులోకి వచ్చే ఈ క్లాస్ తో సరికొత్త అనుభూతిని సొంతం చేసుకోవచ్చని చెబుతున్నారు. ఈ ప్రీమియం ఎకానమీ క్లాస్ కోసం రెండు కొత్త ఏ320 నియో ఫ్లైట్లను సిద్ధం చేస్తుననట్లుగా సదరు సంస్థ తెలిపింది. చిన్న విమానాల్లో ప్రీమియం ఎకానమీ క్యాబిన్ లను తీసుకొచ్చిన తొలి సంస్థగా ఎయిరిండియా నిలుస్తుందని చెబుతున్నారు. ఈ వసతిని మొదట ఢిల్లీ - బెంగళూరు, బెంగళూరు - ఢిల్లీ, ఢిల్లీ - చండీగఢ్, చండీగఢ్ - ఢిల్లీ రూట్లలో తిప్పే రెండు విమానాల్లో ఈ సేవల్ని అందిస్తారు. ఈ క్లాస్ కోసం సిద్ధం చేస్తున్న రెండు ఏ320 నియో విమానాలకు అనుగుణంగా.. రానున్న రోజుల్లో అందుబాటులోకి వచ్చే నియో విమానాల్లోనూ ఈ క్లాస్ ను అందుబాటులోకి తీసుకురానున్నారు. ఈ విమానాల్లో బిజినెస్ క్లాస్ 8 సీట్లు.. ప్రీమియం ఎకానమీలో అదనపు లెగ్ రూమ్ తో 24 సీట్లు.. ఎకానమీ విభాగంలో 132 సీట్లు ఉండనున్నాయి.

# లోకం గురించి పరశురాముని ఆలోచన ఏమిటి?

ఒక రోజు పరశురాముడు దత్తాత్రేయుని సందర్శించడానికి బయలుదేరి మార్గమధ్యలో లోకవ్యవహారం గురించి ఆలోచిస్తూ ఇలా అనుకొన్నాడు. "అయ్యో! నేను ఇంతవరకు దేనిని గురించి ఆలోచించాలో ఆ ముఖ్య విషయం గురించి ఆలోచించలేదు. ప్రవాహంలో పడి కొట్టుకొనిపోతున్నవాడిలా - ఎలా వెళుతున్నానో, ఎందుకు వెళ్ళుతున్నానో తెలియకుండానే అందరితోపాటు నేను కూడా వ్యవహారం చేస్తున్నాను. గ్రుడ్డివాని వెంట వెళ్ళే గ్రుడ్డివారివలె ప్రజలందరూ ఒకరిని చూసి మరొకరుగా వ్యవహారములలో మునిగిపోతున్నారు. తాము చేస్తున్న పనికి పర్యవసానం ఎలా ఉంటుందో తెలుసుకోకుండానే ప్రజలు వ్యవహరిస్తున్నారు. ఎవనికైనా ఒకనికి ఏదో కొంచెం ఫలం దైవికంగా సంభవించడం చూసి, తమకు కూడా అటువంటి ఫలమే అంతకన్నా అధికంగా లభిస్తుందనే పేరాశతో, శక్తికి మించిన పనులను పూనుకొని ఆపదలను కూడా పొందుతున్నారు. ఇదంతా - ఎరను చూసి దానికొరకు గాలములో చిక్కుకొంటున్న చేపలాగా ఉంది. అలాగాక ఈ దిక్కుమాలిన సంసారంలో సుఖం ఏముంది? దేవతల నుండి క్రిమికీటకముల వరకు అందరూ సుఖం పొందాలనే మిక్కిలి ఆరాటంతో వ్యవహరిస్తున్నారు. నాలుక వలన కలిగే రుచి, మైథునం వలన సుఖం క్రిమికీటకములతో సమానంగానే త్రిలోకాధిపతికీ కలుగుతున్నది. భౌతికమైన ఈ దేహం కొరకే సర్వం కోరబడుతున్నది. ఇది మల మూత్ర మాంసం మొదలైన వాటితో పూర్ణమై, కుత్సితమై, దుఃఖమూలమై ఉంది. దీని మూలంగానే పుత్ర-మిత్ర-కళత్ర రూపమైన సంసారం ఏర్పడు తున్నది. ఇటువంటి దేహమునే తననుగా భావిస్తూ దీనికోసమే పామరుడు, పండితుడు కూడా నింద్యకృత్యములకు పాల్పడు తున్నారు. దేహం రోగగ్రస్తమై ముసలితనంలో కృశించి హేయమవడం ఇతరులలో చూస్తున్న ప్రతివ్యక్తి, నా శరీరం మాత్రం అటువంటి బాధలకు లోను కాదు అన్నట్లు వ్యవహరిస్తున్నాడు. ఈ కుత్సితమైన శరీరమునందే స్త్రీలు, పురుషులు సౌందర్యమును భావిస్తూ భోగలంపటులు అవుతున్నారు. నాలుకయొక్క రుచికి, మైథున



సుఖమునకు లోబడి మానవులు ఎల్లప్పుడూ అతి సమీపంలోనే ఉండే మృత్యువును గమనించడం లేదు. తమ జీవితం ఎంత అల్పమైందో గుర్తించని ఈ మానవులు దీర్ఘ కాలంలో, ఎప్పటికో లభించు ఫలములను కోరి నిరంతరం పాటుపడుతున్నారు. స్వార్థం కోసం వీరు ఇతరులను చంపడానికి కూడా వెనుకాడరు. ఇలా కామక్రోధ పరాయణులై వీరు పొందే సుఖం ఏమిటి? అల్పసుఖంకోసం వీరు అధిక దుఃఖమునే పొందుతున్నారు. వీరి ఆశలకు అంతం ఎక్కడ? ఆశ ఉన్నంతవరకు సుఖం ఎక్కడ? మనస్సు కామానికి లొంగడమే మహాదుఃఖము. సర్వసంపదలతో సామ్రాజ్యం లభించినవానికైనా సుఖం ఎక్కడిది? వాటిని ఇంకా అభివృద్ధి చేయాలనే ఆశ వలన, శత్రువులు వచ్చి చంపుతారేమో అనే భయం వలన రాజులకు, ధనవంతులకు కూడా ఎల్లప్పుడూ దుఃఖమే కలుగుతోంది. ఎంతో కష్టపడి మనుష్యులు సంపదలను పొందుతున్నారు. వాటికొరకే మిత్రులు శత్రువులు అవుతున్నారు. పుత్రులు తండ్రులపై తిరగబడుతున్నారు. ప్రియురాలు ప్రియునికి ద్రోహం చేస్తున్నది. భార్యాపుత్రులు కూడా ధనవంతునకు మృత్యువును కోరుతున్నారు. అలా మృత్యువుతో సమానమైన ధనమును కోరుతూ మానవులు కుటుంబమును తమచుట్టూ గూడువలె అల్లుకొని, అందులో చిక్కుపడి బయటకు రాలేక తన్నుకొంటున్నారు. ఎవడు ఏ కుటుంబంతో ఎటువంటి సంబంధమును, ఎంతకాలం కలిగి ఉన్నా ఒకప్పటికి వియోగం పొందక తప్పదు. కానీ, భార్యాపుత్రులతో సంబంధం అత్యంత స్థిరమైనట్లుగా స్నేహమును పెంపొందించుకొని, మనుష్యులు చివరకు మహాదుఃఖమును పొందుతున్నారు. ధనములు, జనములు మొదలుగా సర్వము అత్యంత బలిష్ఠమైన మృత్యువుచేత ఆక్రమింపబడి ఉంది. కావున మనశ్శాంతిని కోరే బుద్ధిమంతుడు ఎవడూ వాటిమీద ఆసక్తి చెందకూడదు. ఏది ప్రాప్తిస్తే భయమే ఉండదో, అటువంటి పదమునే బుద్ధిమంతుడు కోరుకోవాలి. కాబట్టి అభయమును కలిగించే విజ్ఞానం కోసం నేను మహనీయుడైన దత్తాత్రేయుని ఆశ్రయిస్తాను అనుకున్నాడు పరశురాముడు.

# విశ్వ వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

గురువారం/ సెప్టెంబర్/5/2024

www.viswamvoice.com




అంధుల సమక్షంలో లేఖన్ దత్త మొదటి

## పుట్టినరోజు వేడుక

సి.సి.యమ్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో అమ్మమ్మ సునీత ఆర్థిక సహాయంతో భోజనాలు సమర్పణ



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** సి.సి.యమ్ చారిటబుల్ ట్రస్టు స్వచ్ఛంద సంస్థ రాజమహేంద్రవరం వారి ఆధ్వర్యంలో పెద్దాపురం చెందిన కరణం హరికృష్ణ, శిరీష దంపతుల కుమారుడు కరణం లేఖన్ దత్త మొదటి పుట్టినరోజు పురస్కరించు కుని అమ్మమ్మ సునీత ఆర్థిక సహాయంతో రాజమహేంద్రవరం స్థానిక జియోన్ అంధుల పాఠశాల నందు కేక్ కటింగ్, భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సి.సి.యమ్ చారిటబుల్ ట్రస్టు నిర్వహకుడు డా.ద్వారపూడి శ్రీను మాట్లాడుతూ చి.లేఖన్ దత్త మొదటి పుట్టినరోజు వేడుక జియోన్ అంధుల పాఠశాలలో జరగడం చాల సంతోషం, ఆయురారోగ్యాలతో, దేవుని మెండైన ఆశీర్వాదం కలకాలం ఉండాలి అని, తాతయ్య, నానామ్మ, కరణం వీర రాఘవ, వెంకటలక్ష్మి, అమ్మమ్మ సునీతను శ్రీను అభినందించారు. పాఠశాల యాజమాన్యం బెన్నీ మాట్లాడుతూ జియోన్ అంధుల పాఠశాల గత 30 సంవత్సవరాలు నుండి నిర్వహిస్తున్నాము, లేఖన్ దత్త పుట్టినరోజు సందర్భంగా మా పాఠశాలలో ఉన్న పిల్లలు అందరికీ భోజనం పెట్టడం చాల సంతోషంగా ఉంది. మరెన్నో పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని వారు కోరారు.

ఉత్తమ గణిత ఉపాధ్యాయుడు

## కన్నూరి సతీష్ బాబు





**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** బడి అనే నారుమడిలో విద్య అనే విత్తనం వేసి అక్షరం అనే నీరు పోసి చెడు అనే కలుపు తీసి, మంచి, నీతి అనే ఫలాన్ని సమాజానికి అందించే వాడు ఉపాధ్యా యుడు. అజ్ఞానమనే అంధకార చీకటిని పారద్రోలి విజ్ఞానమనే వెలుగును ప్రసాదించే మార్గదర్శి. ఈ మాటకు తీసుపోని వ్యక్తి తూర్పుగోదావరి జిల్లా సీతానగరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయులుగా పని చేయుచున్న కన్నూరి సతీష్ బాబు. ఎన్నో పురస్కారాలు ఎన్నో కార్యక్రమాలు ఆయన సొంతం. నలుగురితో కలిసిపోయే తత్వం. విద్యార్థులు అభిమానించే మాస్టారు. ఒకవైపు పాఠశాల మరోవైపు సమాజ సేవ కార్యక్రమాలు, వేసవి సెలవుల్లో కూడా తన సమయాన్ని పాఠాలు చెప్పడానికే ప్రాధాన్యత. 2007లో ఏలేశ్వరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ద్వారా ఉపాధ్యాయ వృత్తులో అడుగుపెట్టి,ఎందరో విద్యార్థులను ప్రతిభ పరీక్షలకు సిద్ధం చేసి 2017లో గురు బ్రహ్మ అవార్డు పొందారు. అదే సంవత్సరం సీతానగరంలో గణిత ఉపాధ్యాయుడిగా అడుగుపెట్టి పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల శ్రేయస్సు కొరకు తన సమయాన్ని వెచ్చించి గణిత ప్రతిభ పోటీలు, చెక్కుముఖి నేషనల్ మీన్స్ మెరిట్ స్కాలర్షిప్ వంటి పోటీ పరీక్షలకు విద్యార్థులను ప్రోత్సహించడం ద్వారా 2018 లో ఆంధ్ర శ్రీ అవార్డు, 2019లో గురు శిరోమణి అవార్డు పొందారు. 2019లో జూనియర్ రెడ్ క్రాస్ విభాగంలో జిల్లా కలెక్టర్ ద్వారా బెస్ట్ యాక్టివిటీ అవార్డు పొందారు. 2021 లో ఏడో తరగతి గణిత పాఠ్య పుస్తకం రచయితగా సీతానగరం నుండి మొట్టమొదటి వెళ్లారు. 2022లో ఆయనకు విద్యాశాఖ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ఇచ్చింది. మరియు 2022 నుండి జిల్లా సైన్స్ కోఆర్డినేటర్ గా పనిచేశారు. సైన్స్ విభాగంలో ఎందరో విద్యార్థులను జాతీయ స్థాయికి పంపారు. మరోవైపు స్పందన, ఇదా ఇంటర్నేషనల్ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షులుగా ఉన్నారు. ఈ ఫౌండేషన్ ద్వారా సమాజంలో యువతను సన్మార్గంలో నడిపించే బాధ్యత వహించారు. నిత్యం విద్యార్థులు పాఠశాల కోసం ఆలోచించే ఉపాధ్యాయుడు కన్నూరి సతీష్ బాబుభవిష్యత్తులో మరింత ముందుకు వెళ్లాలని కళాశాల యాజమాన్యం విద్యార్థులు కోరుతున్నారు.

పరదాల వీరుడు జగన్ వరదల్లో

# బురద రాజకీయాలు మానుకోవాలి

దీనివల్ల జగన్ స్థాయి ఇంకోమెట్టు దిగజారింది.. దేళ్ళు ల్యాండ్,శాండ్,వైన్,మైన్ దోచుకున్నారు కదా

దోచిన డబ్బుతో వైసీపీ నాయకులు వరద బాధితులకు సాయంచేయవచ్చు కదా..

విజయవాడ వరద బాధితులను అన్నివిధాలా అందుకుంటున్న కూటమి ప్రభుత్వం

సీఎం చంద్రబాబు రాత్రి పగలు దగ్గరుండి సహాయచర్యలు పర్యవేక్షిస్తున్నారు

ఎక్కడికక్కడ స్వచ్ఛంద సంస్థలు ప్రజలకు సాయం చేస్తున్నాయి : రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు

**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** పరదాల వీరుడు పులివెందుల ఎమ్మెల్యే వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి వరదల్లో బురద రాజకీయాలు మానుకోవాలని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. స్థానిక ది రాజమండ్రి ప్రెస్ క్లబ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. వరదలు, వర్షాలతో అతలాకుతమైన విజయవాడ ప్రజలను అన్నివిధాలా ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకుంటోందని, బాధితులకు సహాయం అందించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాత్రిపగలు క్షేత్ర స్థాయిలో పర్యటించి సహాయ చర్యలను పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. కేంద్రం నుండి ఎన్డీఆర్ఎఫ్ బృందాలు, హెలీకాప్టర్లు,డ్రోన్ల ద్వారా వరదనీటిలో చిక్కుకున్న వారికి ఆహారం, నీరు, బిస్కెట్ ప్యాకెట్లు అందచేస్తున్నారని వివరించారు. బోట్లు ద్వారా వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించి పునరావాస కేంద్రాలకు తీసుకు వెళుతున్నారని పేర్కొన్నారు. దీంతో పాటు ఎక్కడికక్కడ స్వచ్ఛంద సేవా సంస్థలు బాధిత ప్రజలకు సేవలు అందిస్తున్నాయని చెప్పారు. విప త్తులను సమర్థవంతంగా ఎదుర్కోవడంలో చంద్రబాబు తనకుతానే సాటి అని నిరూపించుకుంటున్నారని దగ్గర నుంచి చూస్తున్న మీడియా కూడా ప్రశంసలు కురిపిస్తుంటే మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి మాత్రం వరదలో బురద రాజకీయాలు చేస్తూ తన స్థాయిని మరింత తగ్గించుకుంటున్నారని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మండిపడ్డారు.సీఎంగా ఉన్నప్పుడు ఇలాంటి విపత్తులు వస్తే తాడేపల్లి ప్యాలస్ నుంచి బయటకు రాని జగన్ ఇప్పుడు మాత్రం వరద బాధితుల దగ్గరకు వెళ్ళి



ఏమీ అందడంలేదు కదా, ప్రభుత్వం ఏమీ చెయ్యడంలేదుకదా అని వారిని రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.ప్రజలు విపత్తులో ఉంటే రాజకీయాలు చేయడం ఏమిటని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసునిలదీశారు.అధికారంలోఉన్న ఐదేళ్ళూ ల్యాండ్ శాండ్ వైన్,మైన్ దోచేశారు కదా.. అలా దోచిన సొమ్ముతో వైసీపీ నాయకులు ఇప్పుడు బాధిత ప్రజలకు సహాయం చేయాలని సూచించారు. పొరుగున ఉన్న తెలంగాణలోని భారాస ఎమ్మెల్యే హరీష్ రావు వంటి నాయకులు సైతం ఇక్కడ సీఎం చంద్రబాబు వరద నీటిలో తిరుగుతూ సహాయ చర్యలు చేపట్టి బాధితులకు ఉపశమనం కలిగిస్తున్నారని ప్రశంసిస్తుంటే మాజీ సీఎం జగన్ మాత్రం అవగాహన లేకుండా పనికిమాలిన విమర్శలు చేస్తున్నారని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మండిపడ్డారు. జగన్ కూటమి ప్రభుత్వాన్ని అనవసరంగా విమర్శిస్తుంటే 'పీకల్లోతు నీళ్ళు ఉంటే వాళ్ళు మాత్రం ఎలా సాయం చేయడానికి రాగల'రని ఒక బాధిత మహిళ సమాధానం ఇవ్వడం చూసైనా జగన్ కు కనువిప్పు కావాలని అన్నారు. ఎన్నో స్వచ్ఛంద సంస్థలు వరద బాధితులకు సేవలు అందిస్తున్నాయి. ఆమాత్రం సేవలు కూడా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చేయలేరా అని ప్రశ్నించారు. 74 ఏళ్ళ వయసులో కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వరదనీటిలో దిగి బాధితులకు ధైర్యం చెబుతూ పునరావాస చర్యలు చేపడుతున్నారని, గతంలో సీఎంగా ఉన్నప్పుడు జగన్ మాత్రం వరద తగ్గాక కాళ్ళకు బురద అంటకుండా రెడ్ కార్పెట్ వేయించుకుని బాధితులను పరామర్శించడానికి వెళ్ళిన నాటి సంగతులను ఇంకా ప్రజలు మర్చిపోలేదని, అందుకే వైసీపీ నాయకులు అసత్య ప్రచారం, బురద రాజకీయం చేయకుండా వరద బాధితులను ఆదుకునేందుకు చర్యలు చేపట్టాలి. అది చేతకాదనుకుంటే మంచి చేస్తున్న కూటమి ప్రభుత్వానికి నైతిక మద్దతు ఇవ్వాలని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు హితవు పలికారు. కాగా రాజమహేంద్రవరం నుంచి విజయవాడ వరద బాధితులకు 2,3 తేదీల్లో అల్పాహారం, మధ్యాహ్న భోజనం,రాత్రి భోజనాలు 2,34,013 ప్యాకెట్లు పంపించినట్టు తెలిపారు. అలాగే 61,120 రొట్టెలు, బిస్కట్ ప్యాకెట్లు, 45,000 పాల ప్యాకెట్లు, 2,19,500 మంచినీటి ప్యాకెట్లు, 1,32,360 వాటర్ బాటిళ్లు, 20,000 కొవ్వొత్తులు, 20,000 అగ్గిపెట్టలు పంపించినట్టు తెలిపారు. విజయవాడ వరద బాధితులకు సహాయ సహకారాలు అందించేందుకు ముందుకు వచ్చిన, వస్తున్న దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. మీడియా సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ద్వారా పార్వతి సుందరి,బుడ్డిగ రాధా,యిన్నమూరి దీపు, బంగారు నాగేశ్వరరావు, షేక్ బషీర్,శ్యామ్ పాల్గొన్నారు.

# వర్షపు నీట మునిగిన అరటి తోటల సంరక్షణ ఇదీ !

వరద నీటి బాధిత అరటి రైతులకు మేలుకొలుపు

**శంఖవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** ఇటీవల కాలంలో కురిసిన భారీ వర్షాలు, వరదలు కారణంగా నీరు నిల్వ ఉన్న భూమిలోని అరటి పంటలను ఎలా సంరక్షించుకోవాలనే సందేహం, సంశయం రైతులకు కలగడం అత్యంత సహజం. ఇలాంటి విపత్కర, విపత్తు పరిస్థితుల నుంచి అరటి పంటను సంరక్షించుకునే విషయమై కొన్ని మేలైన పద్దతులను కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలోని శంఖవరం, రౌతులపూడి మండలాల ఉద్యానవన శాఖాధికారి హెచ్.అరుణ్ కుమార్ ఈ విధంగా వివరించారు. ఆ వివరాలు ఇవీ. 3 నెలలు కంటే చిన్న వయసు గల మొక్కలు 4-5 రోజుల పాటు 2-3 అడుగుల లోతు నీటిలో మునిగి నప్పుడు వేరు వ్యవస్థ పూర్తిగా కుళ్ళి పోతుంది. ఫలితంగా మొక్కలు బ్రతకటం చాలా కష్టం. నీరు ఆరిన వెంటనే మొక్కలను తీసివేసి, నేల ఆరిన వెంటనే తేలికపాటి దుక్కి చేసి, ఎంపిక చేసిన రకానికి సిఫారసు చేసిన దూరంలో 45-45-45 సెం.మీ పొడవు, వెడల్పు, లోతు గల గుంటలు తీసి టిష్యూ కల్చర్ గాని విత్తన శుద్ధి చేసిన తెగుళ్ళు లేని సూది పిలకలను మరల నాటుకోవాలి. 5-6 నెలల వయస్సు ఉండి గెలలు వేసే దశలో ఉన్న మొక్కల విషయం లోనైతే 5 రోజుల కంటే ఎక్కువగా 3 అడుగుల నీటి లోతులో ఉన్న మొక్కల వేరు వ్యవస్థ పూర్తిగా కుళ్ళి పోతుంది. ఈ మొక్కలు నీరు ఆరిన తరువాత కూడా బ్రతకడం కష్టం. 5 రోజుల కంటే తక్కువగా నీటి ముంపుకు గురైనప్పుడు వేరు వ్యవస్థ పాక్షికంగా దెబ్బతింటుంది. గాలిలో అధిక తేమ



కారణంగా తెల్ల చెక్కర కేళి, గ్రాండ్సన్, వామన కేళి వంటి రకాల్లో సిగటోకా ఆకు మచ్చ తెగులు అధికంగా ఆశించ డానికి అవకాశం ఉంటుంది. నేలలో అధిక తేమ వలన బేక్టీరియా దుంప కుళ్ళు ఆశించ డానికి, వ్యాప్తి చెందడానికి అవకాశం ఉంది. సాధ్యమైనంత త్వరగా ముంపు నీటిని మురుగు నీటి కాల్వల ద్వారా బయటకు పంపే ప్రయత్నం చేయాలి. నేల ఆరిన తరువాత గొర్రుతో అంతర సేద్యం చేసి మొక్క ఒక్కింటికి 100 గ్రా. యూరియా, 80 గ్రా. మ్యూరేట్ ఆఫ్ పొటాష్ను 20-25 రోజుల వ్యవధిలో 2 నుండి 3 ధఫాలు వేయాలి. ఆకులు తడిచే విధంగా 5 గ్రా. పొటాషియం నైట్రేట్ ఒక లీటరు నీటికి చొప్పున తగినంత జిగురు కలిపి వారం రోజుల వ్యవధిలో 3 సార్లు పిచికారీ చేయాలి. సిగటోకా ఆకు మచ్చ తెగులు నివారణకు ప్రాపికొనజోల్ 1 మి.లీ/లీ నీటికి కలిపి జిగురుతో పాటు పిచికారీ చేయాలి. అరటి దుంపలు కుళ్ళి పోకుండా నివారించడానికి కాపర్ ఆక్సీక్లోరైడ్ 3 గ్రా./లీ నీటికి కలిపి లేదా బోర్డో మిశ్రమం 1 శాతం దుంప చుట్టూ తడిచే విధంగా పోయాలి. దుంప కుళు ళ్ళ ఆశించిన మొక్కలను గమనించి, వాటి చుట్టూ 25 గ్రాముల బ్లీచింగ్ పొడి ఒక లీటరు నీటిలో కలిపి మొదలు తడిచేలా పోయాలి. అవసరాన్ని బట్టి 15 రోజల తర్వాత మళ్ళీ పోయాలి. తర్వాత ఈ మొక్కల మొదళ్ళలో 50 గ్రా. సూడోమోనాస్, 250 గ్రా వేప పిండితో కలిపి వేయాలి. పూర్తిగా గెలలు విడిచిన, 75 శాతం లోపల గెల తయారీకి వచ్చిన దశలో ముంపు నీరు వలస వేరు వ్యవస్థ పాక్షికంగా కాని పూర్తిగా గాని దెబ్బతింటుంది. దీని వలన గెల తయారీకి అవసరమైన నీరు, పోషక పదార్థాలు మొక్క తీసుకోలేదు. తద్వారా గెల పూర్తిగా తయారు కాకుండా, పక్వానికి వచ్చి నష్టం కలుగుతుంది. వరద నీటిని సాధ్యం ఐనంత త్వరగా తోట నుండి బయటికి పంపి భూమి అదే విధంగా చేయాలి. ఆకులు, గెలు బాగా తడిచే విధంగా లీటరు నీటికి 5 గ్రా. సల్ఫేట్ ఆఫ్ పొటాష్ 0:0:52, 5 గ్రా. పొటాషియం నైట్రేట్ 13-0-45 ఎరువులను వెనువెంటనే 3 రోజుల వ్యవధిలో 3 సార్లు ఒక దాని తరువాత మరొకటి పిచికారీ చేసుకోవాలి. వెదురు కర్రతో ఊత మిచ్చి మొక్కలు పడిపోకుండా చూసుకోవాలి. తదుపరి గెలలను ఎండిన అరటి ఆకులతో కప్పి వుంచి 15 రోజులలో మార్కెట్ చేసుకోవాలి.


# ముంపుకు ఇబ్బందులు లేకుండా తగు చర్యలు చేపట్టండి

అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్



**అల్లవరం విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లవరం మండలం ఓడలరేవు గ్రామం లో ఉన్న ఫిష్ లాండింగ్ కేంద్రంలో పూర్తి సౌకర్యాలు కల్పించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రావురాల మహేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ గోదావరి వరదలు , భారీ వర్షాలను ఎదుర్కొనే సన్నద్ధత ను పరిశీలించడానికి అల్లవరం మండలంలో పర్యటించారు.. మొదటగా ఆయన ఓడలరేవు ఫిష్ లాండింగ్ కేంద్రాన్ని సందర్శించి మత్స్యకారులకు అవసరమయ్యే వేలం పాట గది (ఆక్షన్ హాల్) , వలలు అల్లుకునే గదులను (నెట్ మెండింగ్ హాల్) ఎప్పుడు నిర్మిస్తారనే అనే అంశంపై ఎగ్జిక్యూటింగ్ ఏజెన్సీ అయిన హెడ్ వర్క్స్ అధికారులను ఆరా తీశారు. ఫిష్ లాండింగ్ కేంద్రంలో జెట్టి నిర్మాణం పూర్తయిందని మిగిలిన పనులను త్వరలోనే పూర్తి చేస్తామని అధికారులు కలెక్టర్ కు తెలిపారు. త్వరలో మిగిలిన సౌకర్యాలను కల్పించే దిశగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం కలెక్టర్ వరదల సమయంలో ముంపు






సమస్యకు కారణం అవుతున్న గోడితిప్ప శివారు గోపాయలంక గ్రామం లో కుమ్మరి కాలువ డ్రైన్ పై ఉన్న అవుట్ ఫాల్ స్లుయిజ్ ను పరిశీలించారు. అవుట్ ఫాల్ స్లుయిజ్ లో ఉన్న 8 షట్టర్లకు మరమ్మత్తులు చేయాల్సి ఉందని .. ఒక షట్టర్ పూర్తిగా దెబ్బతిందని అధికారులు కలెక్టర్ కు తెలిపారు. పాడైన షట్టర్ల స్థానంలో కొత్త



షటర్లు ఏర్పాటు చేసి రైతులకు సమీప గ్రామాలకు ముంపు సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అవుట్ ఫాల్ స్లుయిజ్ కొత్త తలుపులు ఏర్పరచడానికి 80 లక్షల రూపాయలతో ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపామని అధికారులు కలెక్టర్ కు తెలిపారు. గోదావరి నదికి వరద వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో కలెక్టర్ అల్లవరం మండలంలోని డ్రైన్ లు అవుట్ ఫాల్ స్లూయిజ్ లను అధికారులతో కలిసి పరిశీలించారు.డ్రైన్లు గోదావరి నదిలో కలిసే ప్రాంతాల వద్ద చెత్తాచెదారాల వల్ల నీటి ప్రవాహానికి అడ్డంకులు ఏర్పడి పంట పొలాలు ముంపుకు గురవకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అల్లవరం ఎమ్మార్వో యస్ వి యస్ నరసింహారావు, అల్లవరం ఎంపీడీవో కృష్ణమోహన్, ఓడల రేవు సర్పంచి మల్లాడి మంగాయమ్మ, గోడితిప్ప సర్పంచ్, ఇరిగేషన్ డ్రైనేజ్ హెడ్ వర్క్స్ అధికారులు , డ్రైన్ ఏఈ ,సచివాలయ సిబ్బంది,సెక్రటరీ, వి ఆర్ ఓ గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే శిరీష దేవి చొరవతో
## సదరం సర్టిఫికెట్ అందజేత

- టిడిపి సీనియర్ నాయకులు పాటి చలపతిరావు చేతుల మీదుగా అందజేత
- ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన లబ్దిదారుని కుటుంబం



**ఎటపాక, విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం ఎటపాక మండల కేంద్రానికి చెందిన మేకల రాంబాబు అనే వ్యక్తి గత ఐదు సంవత్సరాలుగా పక్షవాతంతో రెండు కాళ్లు పని చేయక నడవలేని స్థితిలో ఉన్నాడు. గత వైసిపి ప్రభుత్వంలో తనకు సదరం సర్టిఫికెట్ కూడా ఇవ్వలేని పరిస్థితి నెలకొంది. దాంతో ఈ విషయాన్ని ఎటపాక తెలుగు తమ్ముళ్లు స్థానిక ఎమ్మెల్యే శిరీష భాస్కర్ దృష్టికి తీసుకెళ్లగా, వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ఇదివరకు స్లాట్ బుక్ చేసుకున్న జంగారెడ్డిగూడెం ఆసుపత్రి వారితో మాట్లాడి వెంటనే సదరం సర్టిఫికెట్ ఇప్పించారు. ఈ సదరం సర్టిఫికెట్‌ను బుధవారం ఎటపాక టిడిపి సీనియర్ నాయకులు పాటి చలపతిరావు చేతుల మీదుగా లబ్దిదారుడు మేకల రాంబాబుకి అందజేశారు. ఈ క్రమంలో మేకల రాంబాబు కుటుంబ సభ్యులు, గ్రామస్తులు ఎమ్మెల్యే శిరీష భాస్కర్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సరిహద్దు వెంకన్న, దుద్దుకూరు రాము, దాడి ప్రవీణ్, పాలడుగు నవీన్, బంటు వెంకన్న, మేకల శేషు తదితరులు పాల్గొన్నారు.

### మాజీ జర్నలిస్ట్‌కు బియ్యం,
## నిత్యవసరాలు అందజేత

- దాతృత్వం చాటుకున్న చేతన మీ సేవ రంజిత్ నాయక్




**భద్రాచలం, విశ్వం వాయిస్ న్యూస్:** అనారోగ్యానికి గురై ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న మాజీ జర్నలిస్టుకు భద్రాచలంకు చెందిన చేతన మీ సేవ నిర్వహకులు , ఆంధ్రప్రభ క్రైమ్ రిపోర్టర్ భూక్యా రంజిత్ నాయక్ బియ్యాన్ని , నిత్యావసర సరుకులు అందజేసి మరోసారి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. భద్రాచలంలో జర్నలిస్టుగా , మెకానిక్‌గా పని చేసిన కోడిరెక్కల శేఖర్ గతంలో ఓ యాక్సిడెంట్‌లో తీవ్రంగా గాయపడ్డాడు. తలకు శస్త్ర చికిత్సలు సైతం జరిగాయి. ఈ నేపథ్యంలో కుటుంబం నడిచే పరిస్థితుల లేకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు పడుతున్నాడు. సాయం కోసం రంజిత్ నాయక్‌ను ఆశ్రయించటంతో 50 కేజీల బియ్యం, నిత్యవసర సరుకులను బుధవారం ప్రముఖ అంతర్జాతీయ ఫోటోగ్రాఫర్ క్లాసిక్ షరీఫ్, కందుల రాము, మథర్‌థెరిస్సా ట్రస్టు నిర్వహకులు కొప్పుల మురళీ చేతుల మీదుగా అందచేశారు. ఈ సందర్భంగా శేఖర్ మీ సేవ నిర్వహకులు రంజిత్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

### ఉచిత వైద్య శిబిరాన్ని
## ప్రజలు సద్వినియోగం చేసుకోండి

ప్రభుత్వ వైద్యాధికారి




**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం రఘుదేవపురం పీహెచ్సీలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఎడతెరిపి లేకుండా వర్షాలు పడుతున్న నేపథ్యంలో అంటూ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ జాగ్రత్త వహించాలని ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అనారోగ్య సమస్యలు వస్తే వెంటనే డాక్టర్ను సంప్రదించాలని వైద్యాధికారి కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి ఎన్. రాజు, హెచ్ ఎస్ సుధాకర్, ఏ ఎన్ ఎం వరలక్ష్మి, ఆశాలు దుర్గ, కుమారి, షర్మిల, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

### సీజనల్ వ్యాధుల పట్ల
# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- అంటువ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి
- అంబేద్కర్‌నగర్ అర్బన్ హెల్త్ సెంటర్ మెడికల్
- ఆఫీసర్ డాక్టర్ బొడ్డేటి అశోక్ కుమార్



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అంబేద్కర్ నగర్ అర్బన్ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బొడ్డేటి అశోక్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం అంబేద్కర్ నగర్ యుపిహెచ్‌సి ఆధ్వర్యంలో అంబేద్కర్ నగర్ 1, కేఎన్ఆర్ పేటలో మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్.వి.ఎం.ఎస్.ఎస్. కుమారి పర్యవేక్షణలో ఫీవర్ సర్వే తో పాటు మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బొడ్డేటి అశోక్ కుమార్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. వర్షాకాలంలో పరిసర ప్రాంతాలలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని కోరారు. జ్వరం ఇతర అంటు వ్యాధులు వచ్చిన వెంటనే డాక్టర్లు సంప్రదించి వైద్య సేవలు పొందాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కాచి చల్లార్చిన నీటిని త్రాగాలని సూచించారు. ప్రతి ఒక్కరూ త్రాగునీటిని కాచి వడపోసి చల్లారిన తర్వాత మాత్రమే త్రాగాలని సూచించారు. ఇంటి వద్ద దోమలు కానీ ఈగ లు కానీ మరి మరి ఏ క్రిమి కీటకాలు లేకుండా ఇంటిని శుభ్రముగా ఉంచుకొనవలన్నారు. వంట చేసే ముందు, భోజనం చేయుటకు ముందు, మరియు మలవిసర్జనకు వెళ్లి వచ్చిన తర్వాత చేతులను శుభ్రముగా కడుక్కోవాలన్నారు. ఇంటిలో దోమలు కానీ ఈగలు కానీ మరి మరి ఏ క్రిమి కీటకాలు లేకుండా ఇంటిని శుభ్రముగా ఉంచుకొవాలన్నారు. ఇంటిలో వృద్ధులు గాని, చిన్న పిల్లలు గాని, మరియు గర్భిణీ స్త్రీలు గాని, బాలింతలు గాని ఉన్న వారు చల్లటి గాలిలో కానీ, మరియు వానలో కాని, తడవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఇంటిలో గాని మీ చుట్టుపక్కల వారికి గాని ఎవరికైనా జ్వరము గాని వాంతులు కానీ విరేచనములు కానీ ,ఏ ఇతర సమస్య వచ్చిన వెంటనే స్థానికముగా ఉన్న ఆశా కార్యకర్తకు గాని, ఏఎన్ఎం నాకు గాని, మరియు ఎం ఎల్ హెచ్ పి వారికి గాని వెంటనే తప్పకుండా సమాచారంను అందించాలని కోరారు. ప్రజలకు ఎలాంటి ఆరోగ్య సమస్య ఉన్న దగ్గరలోని పీహెచ్ సి లేక యుహెచ్ సి లేక ఇతర ప్రభుత్వ వైద్యశాల కానీ సమాచారం ఇచ్చి మీ యొక్క ఆరోగ్యం కాపాడుకోవాలి అవగాహన కల్పించారు. మెడికల్ క్యాంపులో రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్.వి.ఎం.ఎస్.ఎస్. కుమారి, ఏ.ఎన్.ఎం.లు యూ.ఎల్.వి రమా,గెడ్డం మేరీ కుమారి,ఆశా వర్కర్లు ఎం.సూర్యవతి, ఎం.ఆదిలక్ష్మి, ఎం లీలావతి తదితరులు పాల్గొన్నారు.

### ఓడలరేవు ఫిష్ లాండింగ్ కేంద్రంలో
# పూర్తి సౌకర్యాలు కల్పించాలి

జిల్లా కలెక్టర్ అర్.మహేష్‌కుమార్



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్:** ఓడలరేవు ఫిష్ లాండింగ్ కేంద్రంలో పూర్తి సౌకర్యాలు కల్పించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ గోదావరి వరదలు, భారీ వర్షాలను ఎదుర్కొనే సన్నద్ధత ను పరిశీలించడానికి అల్లవరం మండలంలో పర్యటించారు.. మొదటగా ఆయన ఓడలరేవు ఫిష్ లాండింగ్ కేంద్రాన్ని సందర్శించి మత్స్యకారులకు అవసరమయ్యే వేలం పాట గది (ఆక్షన్ హాల్), వలలు అల్లుకునే గదులను (నెట్ మెండింగ్ హాల్) ఎప్పుడు నిర్మిస్తారనే అనే అంశంపై ఎగ్జిక్యూటింగ్ ఏజెన్సీ అయిన హెడ్ వర్క్స్ అధికారులను ఆరా తీశారు. ఫిష్ లాం డింగ్ కేంద్రంలో జెట్టి నిర్మాణం పూర్తయిందని మిగిలిన పనులను త్వరలోనే పూర్తి చేస్తామని అధికారులు కలెక్టర్కు తెలిపారు. త్వరలో మిగిలిన సౌకర్యాలను కల్పించే దిశగా అధి కారులు చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం కలెక్టర్ వరదల సమయంలో ముంపు సమస్యకు కారణం అవుతున్న గోడితిప్ప శివారు గోపాయలంక లో కుమ్మరి కాలువ డ్రైన్ న్ పైనున్న అవుట్ ఫాల్ స్లుయిజ్ ను పరిశీలించారు. అవుట్ ఫాల్ స్లుయిజ్ లో ఉన్న 8 షట్టర్లకు మరమ్మత్తులు చేయాల్సి ఉందని .. ఒక షట్టర్ పూర్తిగా దెబ్బతిందని అధికారులు కలెక్ట ర్కు తెలిపారు. పాడైన షట్టర్ల స్థానంలో కొత్త షటర్లు ఏర్పాటు చేసి రైతులకు సమీప గ్రామాలకు ముంపు సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అవుట్ ఫాల్ స్లుయిజ్ కొత్త తలుపులు ఏర్పరచడానికి 80 లక్షల రూపాయలతో ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపామని అధికా రులు కలెక్టర్కు తెలిపారు. గోదావరి నదికి వరద వచ్చే అవకా శం ఉన్న నేపథ్యంలో కలెక్టర్ అల్లవరం మండలంలోని డ్రైన్ లు అవుట్ ఫాల్ స్లూయిజ్‌లను అధికారులతో కలిసి పరిశీ లించారు. డ్రైన్లు గోదావరి నదిలో కలిసే ప్రాంతాల వద్ద చెత్తాచెదారాల వల్ల నీటి ప్రవాహానికి అడ్డంకులు ఏర్పడి పంట పొలాలు ముంపుకు గురవకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అల్లవరం ఎమ్మార్వో యస్ వి యస్ నరసింహారావు, అల్లవరం ఎంపీడీవో కృష్ణమోహన్, ఓడలరేవు సర్పంచి మల్లాడి మంగాయమ్మ ఇరిగేషన్ డ్రైనేజ్ హెడ్ వర్క్స్ అధికారులు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వినాయక చవితి ఉత్సవాలకు అనుమతులు తప్పనిసరి

ఎస్సై హరీష్‌కుమార్



**అల్లవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లవరం మండలంలో వినాయక చవితి ఉత్సవాలు చేసే వారు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని అల్లవరం ఎస్సై హరీష్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. వినాయకుని విగ్రహాల ఏర్పాటు విద్యుత్ మైక్ పరిమి షన్లు ఎప్పటిలాగే ముందుగా అనుమతులు కోసం ఆలయ కమిటీ నిర్వాహకులు దరఖాస్తు చేసుకోవా లని సూచిం చారు. వినాయక విగ్రహాల నిమజ్జనం సమయంలో ఆలయ కమిటీ నిర్వాహకులు శాంతిభద్రతలకు ఎటువంటి విఘాతం కలగకుండా చర్యలు చూసుకోవాలని సూచించారు. రోడ్లపై దేవుని పేరిట చందాలు వసూలు చేసేటప్పుడు ఎవరిని డిమాండ్ చేయకుండా దేవుని కోసం ఎవరైనా స్వచ్ఛందంగా చందాలు ఇస్తేనే తీసుకోవాలని అలా కాకుండా రోడ్డు పైకి అడ్డం గా వచ్చి ఇష్టారాజ్యం గా వాహనాలను ఆపి ప్రజలను ఇబ్బంది పెట్టొద్దని నిర్వాహకులకు సూచించారు. వినాయక ఉత్సవాలు పేరిట రాత్రి సమయాల్లో రికార్డింగ్ డాన్సులు గాని చట్ట విరుద్ధమైన పనులు ఎవరైనా పాల్పడితే ఉపేక్షించేది లేదని ఎక్కడైనా ఆల యాల వద్ద రికార్డింగ్ డ్యాన్సులు నిర్వహిస్తే ఆలయ నిర్వహకులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఎస్సై హరీష్ హెచ్చరించారు. వినాయకుని ఆలయాలు వద్ద పూర్తి భద్రత ఆలయ కమిటీ నిర్వహకులే బాధ్యత వహించాలని, నిమజ్జనం రాత్రి 10 గంటల్లోపు పూర్తి చేయా లని, నిమజ్జనం చేసేటప్పుడు మద్యపానం సేవించరాదని, బాణాసంచా కాల్చ రాదని తెలిపారు. ఎక్కడైనా ఆలయాల వద్ద రికార్డింగ్ డాన్సులు గాని చట్ట విరుద్ధమైన కార్యక్రమాలు చేపడితే వెంటనే 9490760764 నంబర్‌కు తెలియపరచా లని, తెలియపరిచిన వారి వివరాలు గోప్యంగా ఉంచాలని అల్లవరం ఎస్సై హరీష్ కుమార్ సూచించారు.

### చింతూరు ఏరియా ఆసుపత్రిలో
# అపెండిక్స్ శస్త్ర చికిత్స



**చింతూరు డివిజన్, విశ్వం వాయిస్ న్యూస్:** చింతూరు ఏరియా ఆసుపత్రి లో బుధవారం ఒక వ్యక్తికి అపెండిక్స్ శస్త్ర చికిత్స (24 గంటల కడుపు నొప్పి) నిర్విహించారు. చింతూరు మండలం రామన్న పాలెం గ్రామానికి చెందిన పి.రవికి అపెండిక్స్ (24 గంటల కడుపు నొప్పి) రావడంతో కుటుంబ సభ్యులు తెలంగాణ రాష్ట్రం లోని భద్రాచలంలోని ఒక ప్రయివేటు ఆసుపత్రి కి తీసుకు వెళ్ళారు. అక్కడి వైద్యులు వెంటనే ఆపరేషన్ చేయాలని సూచించారు. చేతిలో డబ్బులు లేకపోవడంతో చేసేదిలేక చింతూరు ఏరియా ఆసుపత్రిలో చేర్పించడం జరిగింది. అక్కడి వైద్యులు వెంటనే ఆపరేషన చేయాలని తెలిపారు. ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్, ఎనస్థీషియా డా. ఎంవీ కోటిరెడ్డి నేతృత్వంలో బుధవారం నాడు కూనవరం ఆసుపత్రి సూపరింటెండెంట్,జనరల్ సర్జన్ డా.మహేష్ బాబు రవికి ఆపరేషన్ విజయవంతంగా నిర్వహించారు. చింతూరు ఏరియా ఆసుపత్రిలో అపెండిక్స్ (24 గంటల కడుపు నొప్పి) విజయవంతంగా ఆపరేషన్ నిర్విహించినట్లు సూపరింటెండెంట్ డా.ఎం.వీ.కోటిరెడ్డి తెలిపారు. గతంలో ఇదే ఆసుపత్రి లో సిజేరియన్లు, ఆర్థోఫెడిక్, హిస్టక్టమీ కేసులకు ఆపరేషన్లు చేసామని, అపెండిక్స్ కేసు ఇది రెండవదని ఆయన తెలిపారు. భద్రాచలం ప్రయివేటు ఆసుపత్రిలో జరిగే ఆపరేషన్లు చింతూరు ఏరియా ఆసుపత్రిలో కూడా నిర్విహించడం ఆనందంగా ఉందని ఇందుకు ఇక్కడి స్పెషలిస్టు డాక్టర్లు వైద్య సిబ్బంది సహకారంతోనే సాధ్యమవుతుందని తెలిపారు. పేషెంట్ రవి ఆరోగ్యం ఉంన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ నర్స్ కుమారి, ఆపరేషన్ థియేటర్ స్టాఫ్ కుమారి, వినయ్, కనక తదితరులు పాల్గొన్నారు.

### వరద ప్రభావిత ప్రాంతాల్లో
## పర్యటించిన చింతూరు ఏఎస్పీ







**చింతూరు డివిజన్, విశ్వం వాయిస్ న్యూస్:** చింతూరు ఏఎస్పీ పంకజ్ కుమార్ మీనాలివరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి సందర్శించారు. ఈ పర్యటనలో భాగంగా చింతూరు శబరి నదిని, చింతూరు మండలంలోని రహదారిపై చేరిన సోకిలేరు వాగు వరదను పరిశీలించారు.అనంతరం వీఆర్ పురం మండలంలోని అన్నవరం వాగు, చింతరేవుపల్లి దగ్గరలోని కన్నాయి గూడెం, ఇప్పూరు వాగులను సందర్శించి వరద పరిస్థితిని పరిశీలించారు. వరద ప్రాంతాల్లో పోలీస్ తీసుకోవాల్సిన చర్యలపై సీఐలకు, ఎస్సైలకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. వాగుల వరద నీటిలో ప్రజలెవ్వరు దాటకుండా భద్రత చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలీసుల సహకారం పూర్తి స్థాయిలో అందిస్తామని తెలిపారు. వరదల్లో ఏమైనా ఇబ్బందులు ఉంటే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తక్షణమే స్పందించి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ప్రమాదభరితంగా ప్రవహిస్తున్న వాగులను ప్రజలు దాటవద్దని ఆయన సూచించారు. ఈ పర్యటనలో చింతూరు సీఐ దుర్గాప్రసాద్, ఎటపాక సీఐ కన్నమ రాజు, చింతూరు ఎస్సై శ్రీనివాస్‌రావు పోలీస్ సిబ్బంది ఉన్నారు.

### పేపర్ బాయ్ షాబీర్‌కు
### శబరి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘన సన్మానం



**చింతూరు డివిజన్, విశ్వం వాయిస్ న్యూస్:** గత 25 సంవత్సరాలుగా ఏపీ, ఒరిస్సా, ఛత్తీస్గఢ్‌లో వివిధ రకాల దినపత్రికలను పాఠకులకు అందజేస్తూ పేపర్ బాయ్ గానే కొనసాగిస్తున్న షాబీర్ కు, బుధవారం అంతర్జాతీయ పేపర్ బాయ్ దినోత్సవం సందర్భంగా శబరి ప్లస్ కప్ చింతూరులో శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎస్కేయం జానీ, కార్యదర్శి సత్య, పాత్రికేయులు ఎంబి చారి, నరేష్,ప్రకాష్, నాగరాజు, రవీంద్రనాథ్, బీజేపీ నాయకులు రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### రెండవరోజు సహాయక కార్యక్రమాల్లో
### కాశి నవీన్‌కుమార్



**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్:** భారీ వర్షాలు, వరదలతో నీట మునిగిన విజయవాడ ముంపు ప్రాంతాల్లోని సహాయక కార్యక్రమాల్లో వరసగా రెండవ రోజు టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్, తూర్పుగోదావరి జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శి మజ్జి రాంబాబు, రాజమండ్రి 50వ డివిజన్ ఇంచార్జ్ మురుకుర్తి రవి యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాశి నవీన్ కుమార్ మాట్లాడుతూ విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలోని 62వ డివిజన్ ప్రాంతంలో ఉదయం నుండి బాధితులకు అల్పాహారం,భోజనం, వాటర్ బాటిల్స్ పంపిణీ చేసామన్నారు.పిల్లలకు పాలు బిస్కెట్లు అందించటం జరిగిందన్నారు.వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యగా మందులు పంపిణీ చేసామని తెలిపారు. వృద్ధులను నీట మునిగిన ప్రాంతాల నుండి సురక్షిత ప్రాంతాలకు తరలించామన్నారు. కష్ట సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపుని అందుకుని సహాయక చర్యల కోసం ప్రభుత్వానికినిధులు,బాధితులకు ఆహారం పంపుతున్న వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సహాయక కార్యక్రమాల్లో నాగేంద్ర, విజయ చౌదరి,సత్తిబాబు,ఎర్రా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్.ఐ, డి.రామ్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన తేదేపా నాయకులు



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం నూతన ఎస్సై డి.రామ్ కుమార్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా స్థానిక తెలుగుదేశం నాయకులు సింగవరం సర్పంచ్ సంగన చిన పోసియ్య మరియు సీతానగరం మండల తెలుగుదేశం సోషల్ మీడియా కన్వీనర్ శ్రీనివాసులు మర్యాదపూర్వకంగా కలిశారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా రెడ్డి నాగేశ్వరరావు

**- పలు ఉపాధ్యాయ సంఘాలు అభినందనలు**



**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్ :** కోరుకొండ మండలంలో 2024 విద్యా సంవత్సరం గాను జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఐదుగురు ఉపాధ్యాయులు ఎంపికైనట్లు మండల విద్యాశాఖ అధికారి టి కుశలోవ దొర తెలిపారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా రెడ్డి నాగేశ్వర రావు ఎంపీఎస్ మధురపూడి, కృపావతి కాపవరం, కే సత్యనారాయణ కోటి కేశవరం, హేమంత్ కుమార్ హిందీ పండిత్ గుమ్ములూరు, సమాధానం కోటి కేశవరం ఎంపికైనట్లు తెలిపారు. వీరికి గురువారం రాజమహేంద్రవరంలో ఆనం కళా కేంద్రంలో జిల్లా కలెక్టర్ ప్రశాంతి, పర్యాటక మరియు సినిమా ఆటోగ్రఫీశాఖ మాత్యులు కందుల దుర్గేష్ తదితరుల చేతుల మీదుగా అవార్డులు అందచేయబడతాయన్నారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులగా ఎంపికైనందుకు పిఆర్టియు, యుటిఎఫ్, ఎస్టియు, ప్రధానోపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.

## చైర్‌పర్సన్ పరామర్శ...



**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** రోడ్డు ప్రమాదానికి గురై శస్త్ర చికిత్స చేయించుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న వైస్సార్సీపీ టౌన్ కన్వీనర్ ముమ్మిడి వరపు బాపిరాజు సోదరి సంధ్యారాణిను మున్సిపల్ చైర్‌పర్సన్ పతివాడ నూక దుర్గారాణి బుధవారం పరామర్శించారు. ఆమె ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ పరామర్శలో కౌన్సిలర్లు శెట్టి కళ్యాణి, నీలం దుర్గ,మొండి భవాని, మాజీ ఏ ఏం సి మాజీ డైరెక్టర్లు కొప్పిరెడ్డి పద్మావతి,కనికెళ్ల పల్లవి తదితరులు ఉన్నారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా రామచంద్రారెడ్డి..



**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** మండపేట పురపాలక సంఘం పరిధిలోని శ్రీ గౌతమి మున్సిపల్ స్కూల్ ఉపాద్యాయులు పడాల రామచంద్ర రెడ్డి జిల్లా ఉత్తమ ఉపాద్యాయులు అవార్డుకు ఎంపిక అయ్యారని మండపేట మండలం విద్య శాఖ అధికారి నాయుడు రామచంద్రరావు తెలిపారు. ఉపాద్యాయ దినోత్సవం సందర్భంగా గురువారం జిల్లా కేంద్రం అమలాపురంలో కలెక్టర్‌చే పడాల పురస్కారాన్ని అందుకోనున్నారు. గౌతమి మున్సిపల్ ఉన్నత పాఠశాలలో గణిత ఉ పాధ్యాయులుగా పడాల రామచంద్ర రెడ్డి పనిచేస్తున్నారు. ఈయన ఎంపిక పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ వద్ద పాము మృతి...

**ఆలమూరు పాము మృతిని చూసి విద్యుత్ అధికారులకు సమాచారం తెలిపిన వింజరపు వీరబాబు...**



**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ వద్ద ఓ పాము విద్యుత్ షాక్ కు గురై చనిపోయిన ఘటన మండపేట లో బుదవారం చోటు చేసుకుంది. పాము మృతి ని చూసి విద్యుత్ అధికారులకు వింజరపు వీరబాబు సమాచారం తెలిపారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండపేట గొల్ల పుంత కాలని కి వెళ్ళే రోడ్ లో శుభమస్తు కళ్యాణ మండపం వెనుక సిమెంట్ రోడ్లు వద్ద ఉన్న ట్రాన్స్ఫర్ ట్రాన్స్ఫర్ లో విద్యుత్ ప్రవహిస్తుంది. దీంతో ఆ సమీపంలు వెళ్లిన ఓ పాము షాక్ తగిలి చనిపోయింది. స్థానికులు ట్రాన్స్ కో అధికారులకు సమాచారం అందించారు. ఈ నేపథ్యం లో ప్రజలు అప్రమత్తతగా ఉండలని విద్యుత్ అధికారులు చెబుతున్నారు. వర్షం నిరంతరాయంగా కురుస్తున్న నేపథ్యం లో విద్యుత్ స్తంభాల కు ట్రాన్స్ఫార్మర్ లకు దూరం గా ఉండలని విజ్ఞప్తి చేశారు.

## వరద బాధితులకు

# మూడో రోజు కొనసాగుతున్న బత్తుల సేవలు

**- బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలింపు**





**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్:** జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు విజయవాడ వరద బాధితులకు మూడవరోజు సహాయక చర్యలు కొనసాగిస్తున్నట్లు రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ తెలిపారు. బుధవారం విజయవాడలోని 58,59 వార్డుల్లో వరద బాధితు లను పడవలపై సురక్షిత ప్రాంతాలకు తరలించారు. రాబోయే మూడు రోజుల్లో అల్పపీడనద్రోణి కారణంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ సూచనల మేరకు ప్రభుత్వం మరింత అప్రమత్తమై సహాయక చర్యలను ముమ్మరం చేసింది. లోతట్టు ప్రాంత ప్రజలను పడవలపై సురక్షిత ప్రాంతా లకు తరలించింది. బాధితులకు శాసనసభ్యులు బత్తుల బలరామ కృష్ణ, సతీమణి బత్తుల వెంకటలక్ష్మి, జనసైనికులు విజయవాడ లోనే మఖం వేసి బాధితులకు స్వయంగా భోజనాలు వండి, సురక్షిత త్రాగునీరుతో పాటు పాలు రొట్టెలు అందిస్తూ సహాయక చర్యలను మరింత ముమ్మరం చేస్తున్నారు. ఎన్డీఏ ప్రభుత్వ ఆదేశాల మేరకు వరద బాధితులకు ప్రభుత్వం అందిస్తున్న సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు. ఈ కార్యక్రమంలో శాసన సభ్యులు బత్తుల బలరామకృష్ణ, నా సేన కోసం నా వంతి కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి జనసైనికులు తదితరులు పాల్గొన్నారు

## వర్షాలు...వరదల పట్ల

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- నల్లా ఛానెల్ పరిశీలనలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు**
**- నీట మునిగిన తుమ్మలోవ... ఆర్యాపురం తదితర ప్రాంతాల పరిశీలన**







**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ప్రస్తుతం కురుస్తున్న అకాల వర్షాలు, గోదావరికి పెరుగుతున్న వరద నీటి ప్రవాహం పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) సూచించారు. నల్లా ఛానెల్, నీట మునిగిన తుమ్మలోవ, ఆర్యాపురం ప్రాంతాలను బుధవారం ఉదయం ఆయన ఎస్పీ నరసింహ కిషోర్, టీడీపీ నాయకులు రెడ్డి మణేశ్వరరావు, బుడ్డిగ రాధా, యాళ్ల ప్రదీప్, కొయ్యల రమణ, నగర పాలక సంస్థ అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ 45వ డివిజన్‌లో రాజీవ్ గాంధీ కాలనీ, ఇందిరానగర్, తుమ్మలోవ, లలితానగర్, ఆర్యాపురం ఇలా నీట మునిగిన ప్రాంతాల్లో పర్యటించడం జరిగిందన్నారు. గోదావరి వరద నీటి ప్రవాహం పెరుగుతున్న నేపథ్యంలో గోదావరి లంకల్లో ఉన్న వారిని పునరావాస కేంద్రాలకు తరలించేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. ఆయా ప్రాంతాల్లోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం జరిగిందన్నారు. పునరావాస కేంద్రాల్లో వారికి కావాల్సిన ఆహార పదార్థాలు, ఇతర సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. వర్షాలు, వరదల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలని సచివాలయాల్లోని సిబ్బంది ఆదేశించడం జరిగిందన్నారు. రాబోయే రెండు రోజులు కూడా వర్షాలు ఇలా కురుస్తాయని వాతావరణశాఖ ఇప్పటికే హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో గోదావరి వరద నీటి ప్రవాహం పెరుగుతుంది. ఈ నేపథ్యంలో నగరంలోని గోదావరి పరివాహక ప్రాంతాలు నీట మునిగే అవకాశం ఉన్నందున నిత్యవసర వస్తువులు, కొవ్వొత్తులు, అగ్గి పెట్టెలు, బిస్కట్లు, పాలు తదితర ఆహార పదార్థాలు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ప్రజలు కూడా పలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అలాగే నిత్యం తాము పర్యటిస్తూ ప్రభుత్వ పరంగా తాము అందించాల్సిన సహాయ సహకారాలు అందిస్తామన్నారు.

## సభ్యత్వాల నమోదుతో పాలనలో

# భాగస్వాముల అవ్వాలి : మోడీ పిలుపు

**- క్షత్రియ బాలసుబ్రమణ్య సింగ్ ఆధ్వర్యంలో బిజెపి సభ్యత్వాల నమోదు**





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం సందర్భంగా స్థానిక పుష్కర్ ఘాట్ వద్ద బిజెపి రాష్ట్ర నాయకులు క్షత్రియ బాలసుబ్రమణ్య సింగ్ ఆధ్వర్యంలో బిజెపి నగర ముఖ్య నాయకులు తమ తమ సభ్యత్వాలను నమోదు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో అతిధులు శ్రీ లక్ష్మీనారాయణ జవ్వార్, ఎన్ఎస్ఎస్ చంద్రశేఖర్, తొవ్విడి సురేష్, నెక్కెళ్ళ బాబురావు, తదితరులు మాట్లాడుతూ ప్రతి పార్లమెంట్లో,నగరాల్లో ప్రజలతో పెద్ద ఎత్తున పార్టీలో సభ్యత్వం నమోదు చేయించాలని దేశంలో నరేంద్రమోడీ పాలనలో భాగస్వాముల అవ్వాలని తద్వారా దేశాన్ని మరింత ముందుకు తీసుకువెళ్లి అభివృద్ధి ఫలాలను ప్రజలకు చేరువ చేయుటలో కార్యకర్తలు ముఖ్య భూమిక పోషించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హీరాచంద్, లలిత జెన్, పిల్లాడి రుద్రయ్య, నిలప్రసాద్, రౌతు వాసు, రాజేశ్వరి, రమణ, కుమారి ,గోవిందు, భువన్, యెర్ర శ్యామ్, కారుమూరి సురేష్, చింతపల్లి సతీష్, కొల్లాపూర్ శ్రీను, గునిశెట్టి కిరణ్, శర్మ రుక్కు, కే విజయలక్ష్మి, మోహన్, రొక్కం రాజేష్, పైపోయిన సురేంద్ర ,లక్కోజు వీరభద్ర రావు, స్థానికంగా పెద్ద ఎత్తున ప్రజలు సభ్యత్వ నమోదు చేసుకున్నారు.

## తుఫాన్ భాదితులకు రూ.10 వేల విలువ చేసే ఫుడ్ పాకెట్స్ అందజేత







**రాజమహేంద్రవరం రూరల్, విశ్వం వాయిస్ న్యూస్:** లయిన్స్ క్లబ్ కొంతమూరు షణ్ముక క్లబ్ ప్రెసిడెంట్ లయిన్ పామర్తి నాగరాజు, క్లబ్ మెంటార్, జోన్ ఛైర్మన్ లయిన్ అడుసుమిల్లి బాబుసార్ ఆద్వర్యంలో విజయవాడ తుఫాన్ భాదితుల సహాయార్థం 10 వేల రూపాయలు విలువచేసే ఫుడ్ పాకెట్స్ ను అందించడం జరిగింది.గళమ్ పత్రిక ఎడిటర్ నాగేశ్వరరావు సహకారంతో జరిగిన ఈ కార్య క్రమంలో కొంతమూరు షణ్ముక క్లబ్ ప్రెసిడెంట్ లయిన్ పామర్తి నాగరాజు, జోన్ ఛైర్మన్ లయిన్ అడుసుమిల్లి బాబుసార్ లు పదివేల రూపాయలు విలువైన బిస్కెట్లు, వాటర్ బాటిల్స్ ను జాయింట్ కలెక్టర్ ఎస్. చిన రాముడుకి వారి చాంబర్ లో అందచేశారు.ఈ కార్యక్ర మంలో లయిన్ బాస్కర్ రాజు, లయిన్ భాషా, లయన్. వీర్రాజు, లయిన్ శమం తకమణి, లయన్ లక్ష్మీ,సాయి తేజ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు వీరవల్లి సోదరుల సాయం..

**ఆహార పొట్లాలు, మంచినీటి బాటిల్స్ పంపిణీ**




**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** విజయవాడలోని వరద బాధితులకు మండలంలోని తాపేశ్వరంలో ఫ్యామిలీ రెస్టారెంట్ నడుపుతున్న వీరవల్లి సోదరులు సాయం అందించి ఆదర్శంగా నిలిచారు. విజయవాడ వరదల్లో చిక్కుకుని తినడానికి తిండి, త్రాగడానికి మంచినీళ్లు లేక ఆకలితో అలమటిస్తున్న నేపథ్యంలో వరద బాధితులను ఆదుకోవడానికి ముందుకు రావాలని ప్రభుత్వం పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో వీరవల్లి సోదరులు తమ వంతు సాయం అందించడానికి ముందుకు వచ్చారు. మానవతా దృక్పథంతో స్పందించి వెయ్యి మందికి సరిపడా బిర్యానీ పొట్లాలు, 1000 వాటర్ బాటిల్స్ తో పాటు 50 వాటర్ ప్యాకెట్ల బస్తాలను సమకూర్చారు. బుధవారం వీరవల్లి సోదరులు తయారుచేసిన ఆహార పదార్థాలను ప్రత్యేక వాహనంలో విజయవాడ తరలించారు. ప్రభుత్వం నిర్దేశించిన స్థానిక ఇందిరా గాంధీ స్టేడియంలో వాటిని అందజేయనున్నట్లు తెలిపారు. వీరవల్లి లోవరాజు, వీరవల్లి త్రినాధులు, వీరవల్లి ఫణీంద్ర, చల్లా వెంకటేష్, బాదంపూడి సత్యనారాయణ, గణేశుల వాసు, వీరవల్లి లక్ష్మణరావు, మట్టా గోవిందు, సాన బోయిన రాజు తదితరులు ఆహార పదార్థాల తయారీకి శ్రమించారు. వారి సేవల పట్ల పలువురు అభినందనలు తెలిపారు. మండపేట మిని వ్యాన్ ఒనర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు షేక్ హుస్సేన్ హర్షం వ్యక్తం చేశారు.

## నాటు సారా పట్టివేత...



**మండపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** మండపేట మండలం వేములపల్లి లో నాటు సారా తరలిస్తున్న ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకొని అతని నుండి 50 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నట్లు మండపేట రూరల్ సీఐ పి దొరరాజు తెలిపారు. మండపేట రూరల్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో దీనికి సంబంధించిన వివరాలను ఆయన వెల్లడించారు. సాధారణ తనిఖీలో భాగంగా మండపేట మండలం వేములపల్లిలో ఎస్సై డి సురేష్ బాబు తన సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో అదే గ్రామానికి చెందిన చిటికెన శ్రీను అనే వ్యక్తి ద్విచక్ర వాహనంపై సారాను తరలిస్తూ తమకు పట్టుపడ్డడు అన్నారు. ఈ మేరకు నిందితుడు నుండి 50 లీటర్ల నాటు సారాను, దాన్ని తరలించడానికి వినియోగించిన ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లుతెలిపారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ రూరల్ పరిధిలో ఎక్కడైనా సారా విక్రయాలు, అమ్మకాలు జరిగితే ఉక్కు పాదం మోపుతామని ఆయన హెచ్చరించారు. అదేవిధంగా సారా అమ్మకాలు ఎక్కడ జరిగినా ప్రజల తమకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వ్యక్తుల వివరాలు గోప్యంగా ఉంచబడతాయి ఆయన అన్నారు. ఈ సమావేశంలో హెడ్ కానిస్టేబుల్ నక్కా సత్యనారాయణ మూర్తి, కానిస్టేబుల్ చిత్తూరు లక్ష్మణ్, వీరబోయిన చందు, పులగుర్త గంగరాజు, హోంగార్డు శ్రీను పాల్గొన్నారు.

## కందుకూరు మున్సిపాలిటీలో రచ్చ రచ్చ..



**కందుకూరు, విశ్వం వాయిస్ న్యూస్:** ఎపిలో మున్సిపల్ ఉద్యోగుల మధ్య అక్కడక్కడా గొడవలు బైటపడుతున్నాయి. ఇటీవల జరిగిన పిఠాపురం మున్సిపల్ అధికారులు గొడవ మరువకముందే కందుకూరు మున్సిపాలిటీలో మరో ఘటన చోటు చేసుకుంది. పెండింగ్ ఫైల్లు క్లియరెన్స్ చేయాల్సిన విషయంలో కందుకూరు మేనేజర్, జూనియర్ అసిస్టెంట్ మధ్య గొడవ మొదలైంది. అదికాస్త తారాస్థాయికి వెళ్ళి కొట్టుకునే వరకు దారితీసింది. ఫుల్లుగా మద్యం మత్తులో ఉన్న జూనియర్ అసిస్టెంట్ వారి బంధువు ఇష్టానుసారం రెచ్చిపోయారు. మేనేజర్‌ను పిడిగుద్దులు గుద్ది చొక్కా చించి కాలర్ పట్టుకుని అతని సీటు నుంచి బయటకు లాగినట్టు తెలిసింది. ఘటనతో నివ్వెర పోయిన కార్యాలయం సిబ్బంది వారిని బలవంతంగా పక్కకు తప్పించారు. గొడవ శతిమించడంతో మున్సిపల్ అధికారులు పోలీసులను పిలిపించారు. కార్యాలయానికి చేరుకున్న పోలీసులు మధ్యం మత్తులో ఉన్న ఉద్యోగి, ఉద్యోగి బంధువును పోలీసు స్టేషనుకు తరలించారు. మూడు రోజుల ముందు కూడా..మూడు రోజుల కిందట కూడా ఓ పాత కాంట్రాక్టర్ ఇద్దరు మున్సిపల్ అధికారులపైకి దురుసుగా వెళ్లి నానా హంగామా చేసాడని తెలిసింది. కార్యాలయం పైన ఉన్న ఆఫీసులోకి వెళ్ళి ఆ అధికారిని నానా మాటలు మాట్లాడి ఆ అధికారికి వార్నింగ్ ఇచ్చాడని తెలిసింది. పోతూపోతూ కింద ఆఫీసులో మరో అధికారికి కూడా వార్నింగ్ ఇచ్చి కార్యాలయంలో ఎలా పని చేస్తారో చూస్తా అంటూ హెచ్చరించినట్లు తెలిసింది.

### విజయవాడకు
## పారిశుధ్య కార్మికుల పయనం



**నెల్లూరు, విశ్వం వాయిస్ న్యూస్:** ప్రభుత్వ ఆదేశాల మేరకు నగర నగరంలోని పారిశుధ్య కార్మికులు విజయవాడ వెళ్లారు. బుధవారం కార్పొరేషన్ కార్యాలయం నుంచి 5 బస్సుల్లో నగర పాలక సంస్థ కమిషనర్ సూర్యతేజ సారథ్యంలో విజయవాడ వరద ముంపు ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ పనులు చేపట్టే ందుకు 166 మంది పారిశుధ్య కార్మికులు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, సచి వాలయం శానిటేషన్ కార్య దర్శులు, మేస్త్రీ వెళ్లారు. బస్సులను అదనపు కమిషనర్ శర్మద, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చైతన్యలు జెండా ఊపి పంపించారు. ఇంజనీరింగ్ విభాగం నుంచి ఈ.ఈ చంద్రయ్య, డి.ఈ లు సురేష్, అనిల్ కుమార్ విజయవాడ విధుల్లో పాల్గొంటున్నారు. శానిటేషన్ విభాగం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

## ఎస్ఐకు సన్మానం



**లింగసముద్రం, విశ్వం వాయిస్ న్యూస్:** లింగసముద్రం నూతన ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన మహమ్మద్ సుభానిని మేదరమెట్ల పాలెం సర్పంచ్ కూరపాటి మాధవి భర్త తెలుగు దేశం పార్టీ నాయకులు కూరపాటి శ్రీనివాసులు బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి సత్కరించారు. ఆయన వెంట మేదరమెట్ల పాలెం గ్రామ టిడిపి అధ్యక్షులు కూరపాటి విజయ భాస్కర్ ఉన్నారు. మండల తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బోడి సురేష్ కూడా ఎస్ఐని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఎంఆర్‌పిఎస్ మండల కమిటీ బృందం ఎస్ఐను మర్యాద పూర్వకముగా కలిసి సత్కరించారు.ఆ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు జలదంకి నరసింగరావు మాదిగ, మండల అధ్యక్షులు కత్తి మధు మాదిగ.,మనోహర్ మాదిగ, సీనియర్ నాయకులు డొక్కా తేజ కత్తి సురేష్ నాయకులు యడవల్లి రాము జడ బిన్నీ, కిషోర్, కిరణ్, ప్రవీణ్ ఉన్నారు.

## 'టిఆర్ఆర్'లో ఇండక్షన్ ప్రోగ్రామ్




**కందుకూరు, విశ్వం వాయిస్ న్యూస్:** కందుకూరు టి ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి గానూ నూతనంగా చేరిన విద్యార్థులకు డిగ్రీ కళాశాలకు పరిచయం చేసే ఇండక్షన్ కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఇప్పటివరకు ఇంటర్ కళాశాల లో ఉన్న విద్యార్థులకు డిగ్రీ విద్యను, కళాశాల విద్య యొక్క ప్రాధాన్యతను, ఇక ఇకనుంచి విద్యార్థినీ విద్యార్థులు తమ లక్ష్యాన్ని ఎలా నిర్దేశించుకోవాలో తెలియజేసే ఇండక్షన్ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం రవికుమార్ ప్రారంభించారు. రవికుమార్ ఈ విద్యా సంవత్సరం నూతనంగా చేరిన విద్యార్థులకు స్వాగతం పలుకుతూ తమ కళాశాలలో ఉన్న అనేక సదుపాయాల గురించి వివరించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏడుకొండల నరేంద్ర, ఇండక్షన్ ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ ఫిజికల్ డైరెక్టర్ శ్రీ కే కరుణకుమార్, డాక్టర్ కె సుజాత ఉన్నారు.

## నేత్రదానంపై అవగాహన

**కందుకూరు, విశ్వం వాయిస్ న్యూస్:** 39వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాల్లో భాగంగా కందుకూరు ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో నేత్రదాన పక్షోత్సవాల సదస్సు ను మెడికల్ సూపరిడెంట్ డాక్టర్ శకుంతల ఆధ్వర్యంలో బధవారం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ కంటి డాక్టర్ సౌమ్య స్రవంతి మాట్లాడుతూ మరణించిన వారి నేత్రాలతో అంధులకు చూపు తెప్పించవచ్చని, దీని కోసం స్వచ్ఛంద సేవా సంస్థలు విరివిగా కషి చేస్తున్నాయన్నారు.సదస్సు అనంతరం 30 మంది నేత్రదానానికి అంగీకార పత్రాలు ప్రభుత్వ కంటి డాక్టర్ సౌమ్య స్రవంతి గారికి అందించడం జరిగింది.ఈ సదస్సులో డాక్టర్ ఇంద్రాణి, డాక్టర్ వెంకటరెడ్డి, డాక్టర్ కళ్యాణ్, ఇతర వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



### సేవలో అయినా, ఉద్యమాల్లోనైనా
# సంజయ్ ఆదర్శప్రాయుడు

- నా గెలుపులో సంజయ్ పాత్ర మరువలేను
- రాజకీయంగా ఎలాంటి అవసరం వచ్చినా ముందుంటా
- సంజయ్ జన్మదిన వేడుకల్లో రాష్ట్ర కార్మిక శాఖా మంత్రి సుభాష్



**ఆలమూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** సేవా కార్యక్రమాలు నిర్వహించడంలోనైనా, ఉద్యమ స్ఫూర్తిని చాటడంలోనైనా బుంగ సంజయ్ అందరికీ ఆదర్శ ప్రాయుడని రాష్ట్ర కార్మిక శాఖా మంత్రి వాశంశెట్టి సుభాష్ అన్నారు. ఆలమూరు మండలం గుమ్మిలేరు లో జరిగిన ఏపీ ఎమ్మార్పీఎస్ఎస్ వ్యవస్థాపకులు బుంగ సంజయ్ మాదిగ జన్మదిన వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. తాను ఘన విజయం సాధించేందుకు సంజయ్ ఒక కారణమని మంత్రి పేర్కొన్నారు. పలు దఫాలు నియోజకవర్గంలో పర్యటించి మాదిగలను సమీకరించడం ద్వారా తన విజయానికి కృషి చేశారని కొనియాడారు. భవిష్యత్ లో సంజయ్ కు ఎటువంటి రాజకీయ మద్దతు అవసరమైన తన వంతు సహకారం సంపూర్ణంగా అందిస్తానని హామి ఇచ్చారు. విలువలతో కూడిన ఉద్యమాలు నిర్వహించడంలో సంజయ్ ఆదర్శ ప్రాయుడని కొనియాడారు. అనంతరం మండపేట మాజీ మున్సిపల్ చైర్మన్ చుండ్రు శ్రీ వర ప్రకాష్ తో కలిసి కేక్ కట్ చేసి సంజయ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అంతకు ముందు జిల్లా నలుమూలల నుండి ఏపీ ఎమ్మార్పీఎస్ఎస్ నాయకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి సంజయ్ కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. పూల దండలు, బొకెలు, దుశ్శలువాలు, మెమోంటో లతో ముంచెత్తారు. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల ఎంఎస్ఎఫ్ అధ్యక్షులు, రాష్ట్ర అధికార ప్రతినిధి బజ్జంకి సుధాకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మల్లిపూడి జగజీవన్ రావు, రాష్ట్ర యువసేన వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం రాజు, ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు సొంగ ప్రసాద్, కాకినాడ జిల్లా అధ్యక్షులు వై. ప్రసాద్, రాజమండ్రి జిల్లా అధ్యక్షులు కొడమంచిలి సూరి, కొనసీమ జిల్లా అధ్యక్షులు సిర్రా శ్రీను, పశ్చిమ గోదావవరి జిల్లా అధ్యక్షులు సి.హెచ్ బ్రహ్మయ్య, ముమ్మిడి వరపు త్రిమూర్తులు, పల్లేటి సతీష్, తాతపూడి మూర్తి, పలివెల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# వినాయకుని పందిళ్ళకు అనుమతి తప్పనిసరి..

### సి.ఐ.దొరరాజు



**మండపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** మండపేట రూరల్ పోలీస్ సర్కిల్ లో వినాయక పందిళ్ళు ఏర్పాటు చేసేవారు తప్పని సరి గా పోలీస్ శాఖ అనుమతులు తీసుకోవాలని రూరల్ సీఐ పీతల దొర రాజు పేర్కొన్నారు. మండపేట సర్కిల్ పరిధిలో విగ్రహాలు పెట్టుకుని పందిరిలు,మండపాలు ఏర్పాటు నిమజ్జనాలకు పోలీసు అనుమతులు తప్పనిసరి అని తెలిపారు. ప్రశాంతమైన వాతావరణంలో అల్లర్లకు ఘర్షణలకు తావు లేకుండా గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రజలు భక్తి శ్రద్ధలతో జరుపు కోవాలన్నారు.సాంస్కృతిక కార్రృమాల పేరిట అశ్లీల నృత్యాలు, రికార్డింగ్ డ్యాన్సులు వంటివి జరిపినట్లయితే కారకులపై తగిన చట్టపరమైన కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.నవరాత్రులలో భాగంగా అన్నింటికీ గణేష్ ఉత్సవ కమిటీల వారిదే పూర్తి బాధ్యత గా పేర్కొన్నారు.గణేష్ ఉత్సవ కమిటీలు 7995095800 మొబైల్ నెంబర్ కు వాట్సాప్ ద్వారా హాయ్ అని మెసేజ్ పంపితే నిరభ్యంతర పత్రం (ఎన్.ఓ.సి) కోసం అనుసరించవలసిన ప్రక్రియ మొత్తం వాట్సాప్ ద్వారా ప్రజల మొబైల్ ఫోన్ కు వస్తుందన్నారు.ఆ తరువాత ఉత్సవ కమిటీలు గణేష్ ఉత్సవ . నెట్ అనే వెబ్ సైట్‌లో గణేష్ మంటపం ఏర్పాటు చేయదలచిన కమిటీ సభ్యుల వివరాలు, మంటపం ఏర్పాటు చేయు ప్రదేశం, ఏ పోలీస్ స్టేషన్ పరిధిలోకి వస్తుంది, విగ్రహం ఎత్తు, మండపం ఎత్తు, విగ్రహ ప్రతిష్ట ఏ రోజు జరుగుతుంది, నిమజ్జనం ఎక్కడ ఏ సమయంలో చేస్తారు, ఏ వాహనం ద్వారా నిమజ్జనం చేస్తారు వంటి వివరాలను నమోదు చేసి దరఖాస్తు చేసుకోవాలన్నారు.దరఖాస్తు సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ వెళ్తుందన్నారు. ఎస్.హెచ్.ఓ ఆధ్వర్యంలో పుర పాలక శాఖ, అగ్నిమాపక విద్యుత్ శాఖల సిబ్బంది బృందంలా ఏర్పడి మండపం ఏర్పాటు చేయు స్థలాన్ని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించి సానుకూలంగా ఉంటె క్యూ అర్ కోడ్ తో నిరభ్యంతర పత్రం జారీ చేస్తారాన్నారు.

# ఉపాధ్యాయులకు ఉచిత వైద్య పరీక్షలు



**నెల్లూరు, విశ్వం వాయిస్ న్యూస్:** ప్రభుత్వ, ప్రైవేటు ఉపాధ్యాయులకు ఉచితంగా వైద్యపరీక్షలు నిర్వహించనున్నట్లు మెడికవర్ సూపర్ స్పెషాలిటీ వైద్యశాల యాజమాన్యం వెల్లడించింది. నేడు జరిగే ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని వారికి పూర్తి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహిం చనున్నట్లు ప్రకటించారు. ప్రభుత్వ, ప్రయివేట్ ఉపాధ్యాయులు నెల రోజుల పాటూ జరిగే ఈ ఉచిత వైద్య పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. బుధవారం నగరంలోని రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో మెడికవర్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సెంటర్ హెడ్ డాక్టర్ ధీరజ్ రెడ్డి, మెడికవర్ కేన్సర్ ఇనిస్టిట్యూట్ సెంటర్ హెడ్ డాక్టర్ బింధు రెడ్డి సమక్షంలో ఉచిత వైద్య పరీక్షలకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ విధినిర్వహణలో ఒత్తిడి గురౌతున్న ఉపాధ్యాయుల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించేందుకు మెడికవర్ వైద్యశాల యాజమాన్యం ముందుకు రావడం అభినందనీ యమన్నారు. డాక్టర్ ధీరజ్ రెడ్డి, డాక్టర్ బింధు రెడ్డి మాట్లాడుతూ నేటి నుంచి నెల రోజుల పాటూ ఉపాధ్యాయులకు 5830 / రూపాయల విలువైన 25 రకాల వైద్య పరీక్షలను పూర్తి ఉచితంగా నిర్వహిం చనున్నా మన్నారు. వైద్య పరీక్షలతోపాటు కార్డియాలజీ, గైనకాలజీ, జనరల్ ఫిజీషియన్ కన్సల్టేషన్ ఉచితంగా అందజేస్తున్నామన్నారు. కంప్లీట్ బ్లడ్ పిక్చర్ తెలిపే 18 రకాల టెస్టులు, బ్రెస్ట్ స్ర్కీనింగ్, బ్లడ్ గ్రూపింగ్ టెస్ట్, ఈఎస్ఆర్, బ్లడ్ షుగర్ టెస్ట్, ఈసీజీ, అల్ట్రా సౌండ్ స్కానింగ్, పిఏపి పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తామన్నారు. టిడిపి నేత కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, మాజీ మేయర్ నందిమండలం భానుశ్రీ, మెడికవర్ హాస్పిటల్ మార్కెటింగ్ మేనేజర్ సతీష్, పిఆర్వో చందు వర్మ పాల్గొన్నారు.

# వరద బాధితులకు రూ లక్ష ఆర్థిక సాయం



**కందుకూరు, విశ్వం వాయిస్ న్యూస్:** ఎపిలో ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదలు విజయవాడను ముంచెత్తడంతో జనజీవనం స్తంభించిన సంగతి తెలిసిందే. వరదల్లో చిక్కుకున్న ప్రజలకు సహాయార్థం కందుకూరు నియోజవర్గంలోని ప్రజా ప్రతినిధులు వరద సహాయార్థం రూ లక్ష డిడిని కందుకూరు సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ కు బుధవారం అందించారు. శ్రీపూజ మాట్లాడుతూ వరదల్లో చిక్కుకున్న ప్రజలకు సహాయం చేయాలనే ఆలోచనతో ఆర్థిక సహాయం అందించటం అభినందనీయమని తెలిపారు. ఆర్థిక సాయం అందజేసిన వారిలో వలేటివారిపాలెం జడ్పిటిసి ఇంటూరి భారతి ( ఇంటూరి హరిబాబు) , కందుకూరు జడ్పిటిసి తొట్టెంపూడి అనసూర్యమ్మ (తొట్టెంపూడి శ్రీనివాసరావు), కందుకూరు ఎంపీపీ ఇంటూరి సుశీల ( ఇంటూరి మాధవరావు), విక్కిరాల పేట సర్పంచ్ గంగవరపు సునంద( గంగవరపు వెంకట్రావు), కొండి కందుకూరు సర్పంచ్ కుమ్మర బ్రహ్మయ్య, పాలూరు దొండపాడు మాజీ సర్పంచ్ గోసల వెంకా రెడ్డి, ఉలవపాడు కీర్తి చిరంజీవి, ఏకాంబరం విశ్వనాథం పాల్గొన్నారు.

## బాధితులకు సాయం

**సత్తెనపల్లి, విశ్వం వాయిస్ న్యూస్:** తుఫాన్ ప్రభావంతో అతలా కూతలమైన విజయవాడ బాధితులకు సత్తెనపల్లి నియోజకవర్గం ప్రజానేస్తం నిర్వాహకులు బుధవారం బాధిత సహాయార్థం నాలుగువేల రొట్టెలు, మూడువేల వాటర్ బాటిల్స్ ను విజయవాడకు పంపించారు. పంపించిన వారిలో షేక్ అబ్దుల్ గఫూర్ తొండపి రషీద్, గుడిపూడి సుభాని, రుద్రావరం బాబావలి, ఇర్ఫాన్ తదితరులు ఉన్నారు.



## రైతులు సూచనలు పాటించాలి



**భీమడోలు, విశ్వం వాయిస్ న్యూస్ :** వానల కారణంగా ముంపుకు గురైన వరి వ్యవసాయ క్షేత్రాలు త్వరితగతిన కోలుకొనేందుకు రైతులు వ్యవసాయ శాఖ ఇస్తున్న సలహాలు, సూచనలు పాటించాలని వ్యవసాయ శాఖ భీమడోలు సహాయ సంచాలకులు పి.ఉషారాజకుమారి, వ్యవసాయ అధికారి ఉషారాణి తెలిపారు. మండలంలో ముంపుకు గురైన వ్యవసాయ క్షేత్రాలను వారిరువురు బుధవారం సందర్శించారు. క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా రైతులతో మమేకమై, వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు మాట్లాడుతూ మండలంలో గత రెండు రోజులుగా 200 ఎకరాల విస్తీర్ణానికి పైగా ముంపుకు గురైనట్టు గుర్తించామన్నారు. ప్రస్తుతం పైరు పిలక దశలో ఉందని, కొల్లేరు ప్రాంతంలోనికి వచ్చే వరద ఉధృతి పెరిగితే పైరు పూర్తిస్థాయిలో మునిగే అవకాశం ఉందని తెలిపారు. దీని నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితులు దృష్ట్యా ముంపుకు గురైన ప్రాంతానికి రైతులు ముందస్తుగా వ్యవసాయ క్షేత్రంలో నిల్వ ఉన్న నీటిని బయటకు తరలించే ఏర్పాటు చేయాలన్నారు. ఆ తర్వాత సశ్యరక్షణ చర్యల్లో భాగంగా యూరియాతోపాటు, పొటాష్‌నుపై పాటుగా వినియోగించి నష్టాన్ని తగ్గించుకోవచ్చునన్నారు. దీనికి అదనంగా రైతులు కార్బెండిజం, మాంకోజెట్ మిశ్రమాన్ని పిచికారీ చేయడం ద్వారా నష్ట శాతాన్ని మరింతగా తగ్గించుకోవచ్చునన్నారు. దీనికోసం డ్రోన్ల వినియోగం చేయటం వల్ల తక్కువ కాల వ్యవధిలో పిచికారీ చేయటం జరుగుతుందని, ఆర్థిక భారం పెద్దగా పడదని తెలిపారు.

## భారీ వర్షాలకు పూరిల్లు నేలమట్టం




**కుక్కునూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** భారీ వర్షాలు పేదరికాన్ని అతలాకుతలం చేశాయి. శనివారం కురిసిన భారీ వర్షానికి మండలంలోని కొండపల్లి గ్రామానికి చెందిన పేరాల లక్ష్మయ్య తండ్రి భైరాగి, మారపాక పెద పున్నయ్యా తండ్రి భూషయ్య అను వారి ఇల్లు నేలమట్టం అయ్యాయని బాధితులు తెలిపారు. అధికారులు పరిశీలించి తమకు న్యాయం చేయాలని వారు వేడుకుంటున్నారు.

### ముంపు ప్రభావిత ప్రాంతాలను
## సందర్శించిన ఎంఎల్ఎ



**కుక్కునూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** వేలేరుపాడు మండలం లోని ముంపు ప్రభావిత ప్రాంతాల్లో పోలవరం ఎంఎల్ఎ చిర్రి బాల రాజు బుధవారం పర్యటించారు. కట్కూరు, కోయిదా పంచాయతీలలో పేరంటాలపల్లి, టేకుపల్లి గ్రామాల్లో లాంచి ప్రయాణం ద్వారా నేరుగా ముంపు గ్రామాలను సందర్శించారు. బియ్యం, కందిపప్పు, పంచదార, ఉల్లిపాయలు, బంగాళాదుంపలు, మంచినూనె, నిత్యావసర సరుకులను ప్రజలకు సరఫరా చేశారు. ఎన్నడూ లేని విధంగా కూటమి ప్రభుత్వం నడుస్తుందని, ప్రజలెవ్వరూ భయభ్రాంతులకు గురవ్వొద్దని, మీకు అండగా మేము ఉంటాము అని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గడ్డమనుగు రవికుమార్, డ్వామా పీడీ రాము, ఆర్‌డిఒ అద్దయ్య, డిఎస్‌ఒ, హస్మాతుల్లా, ఎంపిడిఒ మూర్తి, ఎంఆర్‌ఒ డివి.సత్యనారాయణ, చెల్లన్నదొర, జనసేన మండల అధ్యక్షులు గణేసుల ఆదినారాయణ, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి



**భీమడోలు, విశ్వం వాయిస్ న్యూస్ :** వానలు, వరదలు, వాతావరణ మార్పుల నేపథ్యంలో ప్రతిఒక్కరూ ఆరోగ్య పరిరక్షణ పట్ల శ్రద్ధ వహించాలని, వైద్యాధికారుల సలహాలు, సూచనలు పాటించాలని గుండుగొలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ శ్రీలక్ష్మి కోరారు. భీమడోలులోని గ్రామ సచివాలయం పరిధి-1లో బుధవారం 104 వాహనం ద్వారా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు, సిబ్బంది వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 153 మంది రోగులకు వైద్య పరీక్షలు జరిపి మందులు పంపిణీ చేశారు. వీరిలో వైరల్ జ్వర బాధితుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి అవసరమైన మందులను అందజేశారు. ఎవరికైనా రెండురోజులకు మించి జ్వరం కొనసాగితే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు.

# అంబరాన్నంటిన సంబరాలు

## అతిరథమహారధుల సమక్షంలో అంగరంగ వైభవంగా విశ్వంవాయిస్ తెలుగు దినపత్రిక 8వ వార్షికోత్సవ సంబరాలు












విశ్వం వాయిస్ దినపత్రిక ఎనిమిదవ వార్షికోత్సవ ఆత్మీయ కలయిక సందర్భంగా తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రిలో 8వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ వేడుకలు నిర్వహించిన విశ్వం వాయిస్ దినపత్రిక చైర్మన్ అండ్ ఎడిటర్ ఖండవెల్లి సునీల్ కుమార్, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజమండ్రి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కుడుపూడి పార్థసారథి మరియు విశ్వేశ్వరరెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా కండవెల్లి రాజు మృతికి సంతాపం తెలిపి రెండు నిమిషాలు మౌనం పాటించారు అనంతరం కుడుపూడి పార్థసారథి మాట్లాడుతూ జర్నలిస్టుల యొక్క విలువలను వారి యొక్క ప్రాధాన్యతను తోటి విలేకరులకు వివరించారు మరియు విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ విశ్వం వాయిస్ విలేకరులకు ఎడ్యుకేషన్ కి సంబంధించి ఎప్పుడు ఏ అవసరం వచ్చినా నన్ను కలవండి మీ సమస్యలను పరిష్కరిస్తాను అని భరోసా ఇచ్చారు అనంతరం విశ్వం వాయిస్ చైర్మన్ ఖండవల్లి సునీల్ కుమార్ మాట్లాడుతూ తన జీవితంలో జరిగిన కొన్ని విషయాలను ఉదాహరణగా చెప్తూ విలేకరి అనే వారు ఎలా ఉండాలి ఆచి తూచి ముందడుగు వేయాలి లేదంటే కొన్ని సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది అని హితబోధ చేశారు అనంతరం విశ్వం వాయిస్ దినపత్రికలో పని చేస్తున్న ప్రతి విలేకరికి సన్మానం చేసి సర్టిఫికెట్ తో పాటు షీల్డ్ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా విశ్వం వాయిస్ దినపత్రిక సంబంధించి పాత్రకేయులు అందరూ పాల్గొని ఈ కార్య క్రమాన్ని విజయవంతం చేశారు










VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com